
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
కడప
జిల్లా వార్తలు
5
శుక్రవారం 13 సెప్టెంబరు 2024





సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

చిత్తశుద్ధితో పని చేయాలి

● కలెక్టర్ లోతేటి శివశంకర్

కడప(కలెక్టరేట్) సెప్టెంబరు 12: స్వచ్ఛభారత్ లక్ష్య సాధన కోసం చిత్తశుద్ధితో పని చేసి.. జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శ స్వచ్ఛ జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ లోతేటి శివశంకర్ అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర రాజధాని నుంచి అక్టోబరు 2న స్వచ్ఛభారత్ దివస్ సందర్భంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలపై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వ హిం చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లా డు తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జిల్లా యంత్రాంగం, మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్న పారిశుధ్య నిర్వహణ చర్యలను ప్రతి ఒక్కరూ తప్పక పాటించాల న్నారు. ప్రజలు పారిశుధ్యంపై అవగాహన పెంచుకుని.. మన ఇంటి లాగే పరిసరాలను, శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. 17 నుంచి అక్టోబరు ఒకటో తేదీ వరకు పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ విస్తృతమైన ప్రచారం చేయాలన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్నందున పారిశుధ్య కార్యక్రమాలు వేగవంతంగా నిర్వహించాలన్నారు. చెత్త నుంచి సంపద సృష్టించే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. మురికి కాల్వలు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని, చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. గ్రీన్ అంబా సిడర్‌ల విధులను గౌరవిస్తూ అక్టోబరు 2న వారికి అవార్డులు ప్రదానం చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ దివస్‌లో భాగంగా స్వచ్ఛత షైన్ జన్ భాగీదారి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. రెండు వేర్వేరు చెత్త సేకరణ బుట్టల ద్వారా ప్రతి ఇంటి నుంచి తడిచెత్త, పొడిచెత్తను పారిశుధ్య సిబ్బంది సేకరించేలా చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో డీఆర్వో గంగాధర్ గౌడ్, జడ్పీ సీఈఓ సుధాకర్, డీపీఓ ప్రభాకర్ రెడ్డి, సీపీఓ వెంకట్రావు, డీఈఓ అనురాధ, డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ నాగరాజు, సోషల్ వెల్ఫేర్ డీడీ సరస్వతి, సురేష్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

తాళ్లప్రొద్దుటూరు హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ సస్పెన్షన్

కొండాపురం, సెప్టెంబరు 12: మండలంలోని తాళ్లప్రొద్దుటూరు పోలీస్‌స్టేషన్‌లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ జి.వెంకటేశ్వర్లు, కానిస్టేబుల్ జి.గంగాధర్‌బాబును సస్పెండ్ చేస్తూ ఎస్పీ హర్షవర్ధన్‌రాజు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి, క్రమశిక్షణ ఉల్లంఘించినందుకు ప్రాథమిక విచారణ అనంతరం ఎస్పీ తీవ్రంగా పరిగణించి వారిని సస్పెండ్ చేసినట్లు కొండాపురం సీఐ మహమ్మద్‌రఫీ తెలిపారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో వారిద్దరిపై ఆరోపణలు రావడంతో ఎస్పీ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులకు న్యాయం జరగాలి

● కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్

బద్వేలుటౌన్/ పోరుమామిళ్ల, సెప్టెంబరు 12: పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులకు సత్వరం న్యాయం జరిగేలా చూడాలని కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ పోలీసు అధికారులు, సిబ్బందికి ఆదేశించారు. బద్వేలు పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆకస్మిక తనిఖీ చేసి.. పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లా డుతూ న్యాయం కోసం పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించే బాధితులపట్ల మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. విధి నిర్వహణలో నిజాయితీ నిబద్ధతతో పనిచేసి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేసి.. రికా ర్డులు పరిశీలించారు. సీఐ శ్రీనివాసులు, ఎస్ఐ కొండారెడ్డి, కలసపాడు ఎస్ఐ చిరంజీవి, సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.


పోరుమామిళ్ల పోలీసుస్టేషన్‌లో సీఐతో మాట్లాడుతున్న డీఐజీ



చదువులమ్మ చెట్టు నీడలో..

● ఆర్ట్స్ కళాశాలకు 75 వసంతాలు ● నేడు, రేపు ప్లాటినం సంబరాలు
● హాజరు కానున్న ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌తో పాటు
ఉన్నత స్థాయిలో స్థిరపడిన పూర్వవిద్యార్థులు



కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: ఏడున్నర దశాబ్దాల కిందట జనించిన ఆ విద్యాలయం ఎంతోమంది విద్యార్థుల రూపురేఖలు మార్చి.. వారి జీవితాల్లో వెలుగులు నింపింది. సమాజాన్ని సవ్యంగా నడిపించేందుకు మూలమైంది. ఈ విద్యా ప్రయాణ యజ్ఞంలో ఎన్నో స్ఫూర్తిగాథలు కదిలిస్తే తనువెల్లా విచ్చుకుంటాయి. క్రమశిక్షణ, నిబద్ధత ప్రమాణాలే పెట్టుబడిగా పరిపూర్ణమైన పౌరులుగా విద్యార్థులను తయారు చేసిం ది. రాష్ట్రంలో పాలకులుగా తయారు చేయడమే కాకుండా.. సరిహద్దులు చెరిపి దేశ విదే శాల్లో ఉన్నతస్థాయిలో నిలిచేలా ప్రయోజకులను చేసింది. ఇక విద్యాయజ్ఞంలో అడుగడు గునా సవాళ్లను ఎదుర్కొంటూ.. మొక్కవోని దీక్షతో మారుతున్న కాలమాన పరిస్థితులను అవగతం చేసుకుంటూ.. విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా జాతీయ సంస్థల గుర్తింపును అందుకుని.. స్వాతంత్ర సంస్థగా ఎదిగింది. ప్రస్తుతం ఈకళాశాల ప్లాటినం (75 వసం తాల) జూబ్లీ ఉత్సవాలు జరుపుకోవడానికి సిద్ధమైంది. ఇంతటి విశిష్టత కలిగిన కడప నగరంలోని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలపై ప్రత్యేక కథనం.

కడపలోని జిల్లా పరిషత్ భవనంలో 1948వ సంవత్సరం 136 మంది విద్యా ర్థులతో బీఏ, బీకాం, పీఈసీ కోర్సులతో ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఏర్పాటయ్యింది. నూతన భవనాల నిర్మాణం కోసం 1952 సంవత్సరంలో అప్పటి సీఎం రాజగోపాలచారి కళాశాలకు సంబంధించి 90 ఎకరాల స్థలాన్ని మంజూరు చేశారు. అంతేకాకుండా ఆయనే కళాశాల భవన నిర్మాణ పనులకు శిలాఫలకం వేశారు. 1954 సంవత్సరానికి నిర్మాణాలు పూర్త య్యాయి. ఆనాటి మద్రాసు యూనివర్శిటీ వైస్‌చాన్సలర్ ముదిలిరగాయరపిళ్లా కళాశాల నూతన భవనాలు ప్రారంభించారు. అప్పటి వరకు జడ్పీ భవనంలో కొనసాగుతున్న కళాశాల నూతన భవనంలోకి మారింది. 136 మంది విద్యార్థులతో ప్రారంభమైన కళాశాల ప్రస్తుతం 1300కు పైగా విద్యార్థులు సంఖ్యకు చేరుకుంది. మూడు కోర్సుల నుంచి 20 కోర్సులకు చేరింది. అంతేకాదు.. కళాశాల ప్రమాణాలకు పెద్దపీటగా మారుతూ వచ్చింది. క్రమంగా ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీలో చదువుతున్నారంటే ఓ రకమైన క్రేజ్. ప్రతిభా వంతులుగా గుర్తించేవారు.

కళాశాలలో చదివిన విద్యార్థులు ఎంతో మంది ఉన్నతస్థాయికి ఎదిగారు. వీరిలో ప్రధానంగా ఐఏఎస్ అధికారులుగా డాక్టర్ జవహర్‌రెడ్డి, ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఐపీఎస్‌గా కె.లక్ష్మిరెడ్డి, ఐఎఫ్ఎస్‌లుగా కేఆర్ఎం రెడ్డితో పాటు కమిషనర్లుగా, ఉన్న తాధికారులుగా విభిన్నస్థాయిల్లో పనిచేస్తున్నారంటే.. ఇందులో గురువులు అకుంఠిత దీక్ష , అంకితభావం ఏ స్థాయిలో ఉందో అవగతం చేసుకోవచ్చు. అంతేకాదు.. కళాశాల విద్యార్థులు ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలు, మంత్రులుగా ఎదిగిన క్రమం చూస్తే విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కళాశాలలో బీజం పడిందని చెప్పవచ్చు. మారుతున్న కాలామాన పరిస్థి తులకనుగుణంగా ఉన్నత విద్యలో వస్తున్న మార్పులను అనుసరిస్తూ న్యాక్‌వంటి జాతీయ స్థాయి గుర్తింపును అందుకుని స్వాతంత్ర్య సంస్థ(అటానమస్) కళాశాలగా ఎదిగింది. ప్రస్తుతం కళాశాలలో 54 మంది సహాఆచార్యులు, సహాయ ఆచార్యులు, ఆచార్యులుగా పనిచేస్తున్నారు. వీరిలో 48 మందికి పీహెచ్‌డీ అర్హత ఉండడం గమనార్హం. పది మంది అధ్యాపకులు ఒప్పందం ప్రాతిపదికన బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

నేడు ప్రారంభోత్సవ సమావేశం

ఆర్ట్స్‌కళాశాల ప్లాటినం జూబ్లీ ప్రారంభోత్సవ సమావేశం శుక్రవారం ఉదయం 9.45కు ప్రారంభం కానుంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శివశంకర్ హాజరు కానున్నారు. అలాగే కడప ఎమ్మెల్యే మాధవీ, ఉన్నత విద్యా కమిషనర్ డాక్టర్ పోలా బాస్కర్, పూర్వవిద్యార్థి, ఐఏఎస్ విశ్రాంత ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కేఎస్ జవహర్‌రెడ్డి, ఇండియన్ స్టాటస్టికల్ ఇనిస్టిట్యూట్ డైరెక్టరు పూర్వవిద్యార్థి ప్రొఫెసరు బీఎల్ఎస్ ప్రకాశరావు హాజరు కానున్నారు.



రేపు పూర్వవిద్యార్థుల సమావేశం

ప్లాటినం జూబ్లీకి సంబంధించి ఈ నెల 14న పూర్వ విద్యార్థుల సమావేశం జరగనుంది. సమావేశానికి పూర్వవిద్యార్థులు హాజరు కానున్నారు. పూర్వవిద్యార్థులు ఎం.వేణు గోపాల్‌రెడ్డి ఐఏఎస్, కె.లక్ష్మిరెడ్డి ఐపీఎస్, కేఆర్ఎం రెడ్డి ఐఎఫ్ఎస్‌తో పాటు వివిధ యూనివర్శిటీల వైస్‌చాన్సలర్లుతో పాటు పలువురు పాల్గొననున్నారు.


ఆర్ట్స్ కళాశాల

చిత్రహింసలు పెడుతున్నారు..

● కువైత్ నరకం నుంచి నన్ను కాపాడండి..
● సెల్ఫీ వీడియోలో మహిళ ఆవేదన ● స్పందించిన మంత్రి మండిపల్లి

సంబేపల్లి, సెప్టెంబరు 12 : బతుకుతెరువు కోసం కువైత్‌కు వెళ్లిన ఓ మహిళను అక్కడ చిత్రహింసలకు గురి చేస్తున్నారని, తనను కాపా డాలని మంత్రి రాంప్రసాద్‌రెడ్డిని సెల్ఫీ వీడియోలో కోరింది. దీనికి స్పందించిన మంత్రి ఆమెను ఎలాగైనా ఇండియాకు రప్పించాలాని సంబంధిత మంత్రి, అధికారులకు ఆయన లెటర్ రాశారు. వివరాలిలా ఉన్నాయి. సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లికు చెందిన కవిత అనే మహిళ బతుకుతెరువు కోసం 8 నెలల క్రితం కువైత్‌కు వెళ్లింది. ఆమెకు ముగ్గురు కూమా ర్తెలు, భర్త వెంకటేశ్వర్లు ఉన్నారు. భర్త విక లత్వంతో బాధపడుతున్నారు. ఒక కుమార్తె 6 తరగతి, మరో కుమార్తె 8 తరగతి చదువుతుండగా పెద్ద కుమార్తె సమీపంలోని ఫ్యాక్టరీలో కూలి పనికి వెళుతోంది. కుటుంబ పోషణ కోసం తాను కువైత్‌కు వెళ్లానని, అక్కడ కొంతమంది నన్ను చిత్రహింసలకు గురి చేస్తున్నారని రోదిస్తూ సెల్ఫీ వీడియోను విడుదల చేసింది. దీనిని చూసిన మంత్రి స్పందించి ఆమెను ఇండియాకు రప్పిస్తామని, వెంటనే సంబంధిత మంత్రి, అధికారులకు లెటర్ రాశారు.



జాతీయ క్రికెట్ జట్టు కెప్టెన్‌గా అనీల



నందలూరు, సెప్టెం బరు 12: జాతీయ స్థాయిలో జరిగే కేంద్రీయ విద్యాల యాల క్రికెట్ పోటీల్లో పాల్గొనే జట్టు లో మన రాష్ట్రం నుంచి నందలూరుకు చెందిన విద్యార్థిని ఆరెం అనీల కెప్టెన్‌గా ఎంపికైంది. ఈనెల 22న రాజస్థాన్ రాష్ట్రం అజ్మీర్‌లో జాతీయ స్థాయిలో అండర్-17 విభాగంలో కేంద్రీయ విద్యాలయాల క్రికెట్ పోటీలు జరగనున్నాయి. ఈ పోటీల్లో జాతీయ స్థాయిలో 7 జట్లు మాత్రమే పాల్గొంటాయి. ఈ జట్లల్లో మన రాష్ట్రం నుంచి మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన ఆరెం రామచంద్రయ్య, సుమలత దంపతుల కుమార్తె రాజంపేట కేంద్రీయ విద్యాలయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని ఆరెం అనీల కెప్టెన్‌గా ఎంపికైంది. నందలూరు క్రికెట్ సబ్‌సెంటర్‌లో 4 సంవత్సరాలుగా శిక్షణ పొందుతోంది.

మంత్రి లోకేశ్‌కు చెక్కును అందిస్తున్న శ్రీనివాసరెడ్డి, క్రిష్ణారెడ్డి తదితరులు


వరద బాధితులకు టీడీపీ నేతల సాయం

● రూ.5లక్షలు డీడీని మంత్రి నారాలోకేశ్‌కు అందజేత

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: విజయవాడ వరద బాధితులకు కడప నియోజక వర్గ టీడీపీ నేతలు వితరణగా రూ.5లక్షలు అందజేశారు. గురువారం విజయవాడలో మంత్రి నారాలోకేశ్‌కు టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి చేతుల మీదుగా చెక్కును మాజీ సర్పంచ్ క్రిష్ణారెడ్డి, ఎద్దుల శంకర్, ఎ.అమరనాథరెడ్డి, ఆకుల బాలక్రిష్ణ, దేవునికడప మదన్‌యాదవ్, రమేశ్ యాదవ్, ఉక్కాయపల్లె జానకిరాం, అలంఖాన్‌పల్లె శశికుమార్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప కార్పొరేషన్ పరిధిలో 1, 2, 3 డివిజన్లలో స్థానికుల నుంచి సేకరించిన నిధులను వరద బాధితులకు అందజేశామని తెలిపారు.

బదిలీలకు.. కసరత్తు ముమ్మరం

● ఇక మూడు రోజులే గడువు
● కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తి
● జాబితా సర్వం సిద్ధం
● జడ్పీ, డీపీవో, పీఆర్, ఆర్‌డబ్లుఎస్ శాఖలో హడావిడి
● దీర్ఘకాలం కొనసాగడంపై అభ్యంతరం

కడప రూరల్, సెప్టెంబర్ 12: ఉద్యోగుల బదిలీలను సెప్టెంబర్ 15 లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. దీంతో ఇక మూడు రోజులే గడువుంది. అంటే శుక్ర, శని, ఆదివా రాలలో ప్రక్రియను ముగిం చాల్సి ఉంది. ఇందులో ఆదివారం సెలవురోజు కావ డంతో పంచాయతీరాజ్‌శాఖ పరిధిలోని జడ్పీ, డీపీవో, పీఆర్, ఆర్‌డబ్లుఎస్ శాఖల అధికారులు గత నాలుగు రోజుల నుంచి ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ (పీఆర్), పం చాయతీశాఖ (డీపీ వో)లలో ఆయా విభాగాల ఉద్యో గులకు బదిలీల కౌ న్సె


లింగ్

ప్రక్రియను పూర్తి చేశారు. అలాగే అత్యంత కీలకమైన జడ్పీ శాఖలో కౌన్సెలింగ్ పద్ధతిన కాకుండా సీఈవో నేతృత్వంలో అధికారుల బృందం బదిలీలకు దరఖాస్తు చేసుకున్న వారి అర్జీలను నిబంధలను అనుసరించి పరిశీలించారు. ఇలా జడ్పీ, పీఆర్, డీపీవో, ఆర్‌డ బ్ల్యుఎస్ శాఖలు బదిలీల జాబితాను దాదాపు సిద్ధం చేశారు. జడ్పీశాఖలో సిద్ధం చేసిన జాబితాను ఒకమారు జడ్పీ సీఈవో సుధాకర్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో రమణారెడ్డి, ఏవో భాస్కర్‌రెడ్డి, సీనియర్ స్టేనో గ్రాఫర్ శ్రీనివాసులరెడ్డిల బృందం పరిశీలించారు. సదరు జాబితాను జడ్పీ చైర్మన్ జె.శారద, సీఈవోలు చర్చించాక తుది నిర్ణయం తీసుకోనున్నారు. ఇలా పైశాఖలలో బదిలీల హడావిడి జోరందుకుంది. ఇదిలా ఉండగా జిల్లాపరిషత్తు విభాగంలో ఉద్యోగు లుగా చేరి తర్వాత పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ వి భాగానికి డిప్యుటేషన్‌పై వచ్చిన పలువురు దీర్ఘకాలం గా కొనసాగుతుండడంపై ఆ విభాగం ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. జీవో 75 మార్గదర్శ కాల ప్రకారం ఐదేళ్లుగా కొనసాగుతున్న వారిని బదిలీ చేయాల్సి ఉండగా.. 10 నుంచి 15 సంవత్సరాలుగా కొనసాగుతుండడంతో తాము అవకాశాలను కోల్పోతు న్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

శాఖల వారీగా...

జిల్లా ప్రజాపరిషత్తుశాఖలో మొత్తం 1114 మంది అధి కారులు, ఉద్యోగులు, సిబ్బంది పనిచేస్తుండగా.. 5 ఏళ్ల సర్వీస్ పూర్తిచేసిన వారు 438 మంది ఉన్నారు. వీరిలో ఉద్యోగుల బదిలీలకు 437 దరఖాస్తులు వచ్చాయి. ఇం దులో ఎంపీడీవోలు 17 మంది, ఏవోలు 34 మంది, సీ నియర్ అసిస్టెంట్లు 40 మంది, జూనియర్ అసిస్టెంట్లు 108మంది, టైపిస్టులు 31మంది, రికార్డు అసి స్టెంట్లు 102 మంది, అటెండర్లు 105 మంది దరఖాస్తు చేసుకున్నారు. అయి తే 5 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసిన వారిలో కొందరు వారి పలుకుబడిని, సాకుల ను అడ్డం పెట్టుకొని యథాస్థా నంలో ఉండేందుకు పావులు క దుపుతున్నారు. దీంతో ప్రభుత్వ నిబంధ నలు నే తిబీరకాయ చందంలా మారిపోతున్నాయి.

పంచాయతీరాజ్‌శాఖ(డీపీవో)లో..

జిల్లా పంచాయతీరాజ్‌శాఖ (డీపీవో)లో ఆశాఖ జిల్లా ఉన్నతాధికారి ప్రభాకర్‌రెడ్డి నేతృత్వంలో అధికారుల బృందం బదిలీల జాబితాను సిద్ధం చేస్తున్నారు. ఉమ్మడి కడప జిల్లాలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు (ఏవోలు) నలుగురు ఉండగా ఐదేళ్ల సర్వీసు పూర్తి చేసిన వారు ఒకరు ఉన్నారు. సీనియర్ అసిస్టెంట్లు 6 మందికి ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసిన వారు ఒకరు ఉన్నారు. అలాగే జూనియర్ అసిస్టెంట్లు 18 ఉండగా.. ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసిన వారు ఒకరు ఉన్నారు. టైపిస్టులు 7 మంది ఉండగా ఐదేళ్ల సర్వీసు పూర్తిచే సిన వారు లేరు. రికార్డు అసిస్టెంట్ ఒకరు ఉండగా ఐదేళ్ల సర్వీసు పూర్తి చేశారు. ఆఫీస్ సబార్డినేట్స్ 12 మందికి ఐదేళ్ల సర్వీసు పూర్తిచేసిన వారు ఒకరు ఉన్నారు.

గ్రేడ్-5 పంచాయతీ సెక్రటరీలకు...

డీపీవో శాఖలో గేడ్-1, 2, 3, 4, 5 పరిధిలో 400 మంది కి పైగా పంచాయతీ కార్యదర్శులు ఉండగా... వీరిలో గ్రేడ్-5 పంచాయతీ సెక్రటరీలకు బదిలీల కౌన్సెలింగ్ నిర్వహించారు. మొత్తం 118 మందికి గాను 116 మం ది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. బదిలీకి సంబంధిం చిన ఆన్‌లైన్ దరఖాస్తుతో పాటు మెడికల్, మ్యూచువ ల్, ప్యాన్స్ తదితర సర్టిఫికెట్లను వెరిఫికేషన్ చేశారు.

డిజిటల్ అసిస్టెంట్లకు..

కడప, అన్నమయ్య జిల్లాలలోని ఆయా గ్రామ సచివా లయాలలో పనిచేస్తూ.. ఆన్‌లైన్‌లో బదిలీలకు దర ఖాస్తు చేసుకున్న డిజిటల్ అసిస్టెంట్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. వైఎస్ ఆర్ కడప జిల్లా నుంచి 111 మంది దరఖాస్తు చేసుకోగా 106 మంది, అన్నమయ్య జిల్లా నుంచి 67 మంది దరఖాస్తు చేసుకోగా 60 మంది కౌన్సెలింగ్‌కు హాజరయ్యారు. కలెక్టర్ అనుమ తితో ఈనెల 15న బదిలీల ఉత్తర్వులను అందజేస్తామ ని డీపీవో ప్రభాకర్‌రెడ్డి తెలిపారు.

సిఫార్సు లేఖలు జతచేసి..

ఆయా కేంద్రాలలో ఐదేళ్లకు పైగా పనిచేస్తున్న వారిని బదిలీ చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాల్లో స్పష్టం చే యడంతో వారికి స్థానచలనం కలగనుంది. పరిపాలన కారణాలు, వినతి బదిలీలకు అవకాశం కల్పించడంతో ఆయా విభాగాల వారీగా ఉద్యోగులు అర్జీలు సిద్ధం చే సి ప్రజాప్రతినిధుల నుంచి సిఫారసుల లేఖలు తీసు కొని అర్జీలకు జతచేసి ఇచ్చారు. ఒకే ప్లేస్‌కు ఇద్దరు ముగ్గురు పైబడి దరఖాస్తు చేసుకొని.. ప్రతి ఒక్కరు సిఫారసు లెటర్లను అందజేయడంతో ఎవరిని పరిగణ లోకి తీసుకోవాలనేది అధికారులకు క్లిష్ట త రంగా మారింది. ఇదిలా ఉండగా బదిలీలకు దరఖాస్తు చేసు కున్న ఆయా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది అనుకున్న చోటికి బదిలీ కావడానికి జోరుగా పైరవీలు సాగిస్తుసన్నట్లు సమాచారం. ఇప్పటికే కొందరు వారి వారి అనుకూలతను బట్టి ఎమ్మెల్యేల లెటర్లను సంపా దించుకోవడంతో పాటు కోరుకున్న సీటును దక్కించు కోవడానికి బేరసారాలను సాగిస్తున్నట్లు వినికిడి.

బదిలీల ప్రక్రియ పొడిగింపు అంటూ ప్రచారం

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి ప్రభు త్వం తొలుత ఆగస్టు 19 నుంచి 31 లోపు సాధారణ బదిలీలకు గడువు నిర్ణయించింది. అయితే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు ఆటంకాలు ఎదురు కాకూడదని భావించి సెప్టెంబర్ 15వ తేదీ వరకు బదిలీల ప్రక్రియను పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. అయితే సెప్టెం బర్ 1 నుంచి కోస్తా, ఉత్తరాంధ్రలలో భారీ వర్షాలు కురుస్తుండడంతో పాటు ఎగువ ప్రాంతం నుంచి వరద ఉధృతంగా రావడంతో ప్రభుత్వ యంత్రాం గంతో పాటు ఆయాశాఖల రాష్ట్ర, జిల్లాస్థాయి అధికా రులు బాధితులకు సహాయ కార్యక్రమాల్లో నిమగ్న మయ్యారు. ఈ క్రమంలో బదిలీల ప్రక్రియ మరికొన్ని రోజులు పొడిగింపు జరుగుతుందని ప్రచారం సాగు తోంది. ఇప్పటికే సోషల్ మీడియాలో పొడిగింపు జరి గినట్లు వైరల్ అవుతోంది.

సురక్షిత ప్రయాణమే లక్ష్యం

● బస్సుల కండీషన్‌పై ప్రత్యేక దృష్టి
● తీర్థ, విహార, వివాహ, యాత్రలకు బస్సులు
● కడప గ్యారేజీ త్వరలో వినియోగంలోకి..
● ఆర్టీసీ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెంగల్‌రెడ్డి



కడప (మారుతీనగర్) సెప్టెంబరు 12: ప్రయాణీకులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యమని.. అందుకు వీలుగా బస్సుల కండీషన్‌పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆర్టీసీ కడప జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చెంగల్‌రెడ్డి స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఈడీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జోన్ వ్యాప్తంగా గల అన్ని గ్యారేజీల ద్వారా బస్సుల కండీషన్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా బస్సుల శుభ్రత విషయంలో తగిన చర్య లు తీసుకోనున్నట్లు వెల్లడించారు. కడప జోన్‌లో సుమారు 52 డిపోల ద్వారా వివిధ రకాల బస్సులు పలు ప్రాంతాలకు నడుస్తున్నాయన్నారు. నిర్మాణంలో ఉన్న కడప ఆర్టీసీ గ్యారజీని త్వరలో వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. ప్రస్తుతం వున్న బస్సులకు అదనంగా మరికొన్ని అద్దె కొత్త బస్సులు రానున్నా యని తెలిపారు. వచ్చే అక్టోబర్ నెలలో జరుగనున్న తిరుమల బ్రహ్మోత్సవా లకు జోన్ వ్యాప్తంగా గల అన్ని డిపోల నుంచి ప్రత్యేక బస్సులను సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే వివిధ ప్రదేశాలలో గల దేవాలయాలకు, తీర్థయాత్రలకు, (శబరిమలై.) విహార యాత్రలకు, వివాహాది కార్యక్రమాలకు కూడా బస్సులను బాడుగలకు ఇచ్చేందుకు సిద్ధంగా వున్నా మన్నారు, అందు కు వీలుగా వివిధ రకాల బస్సులు (ఎక్స్‌ప్రెస్, సూపర్‌లగ్జరీ, ఏసీ బస్సులు) కావాలనుకునే వినియోగదారులు ఆయా డిపోల మేనేజర్‌లను సంప్రదించా లన్నారు. ఇటీవల పుట్టపర్తి నుంచి 4 బస్సులు ఆయోధ్యకు వెళ్లినట్లు స్పష్టం చేశారు. అదే తరహాలో కడప డిపో నుండే కాకుండా రాయలసీమ వ్యాప్తంగా గల మిగతా అన్ని డిపోల నుంచి కూడా అయోధ్యకు ప్రత్యేక బస్సులు వేయడానికి సిద్ధంగా వున్నామన్నారు. కొంతమంది (40, 50) సమూహంగా వెళ్లాలనుకునే వారి కోసం బస్సు లను తిప్పగలమన్నారు. ప్రధానంగా బస్సుల ద్వారా పార్శిల్ రవాణా మరింతగా జోరం దుకునేలా ఆయా బస్సుల డిక్కీలు, టాప్‌లలో అనువుగా వుంటాయని, వాటిని లీజ్ తరహాలో వినియోగించుకునే వారు ఆయా డిపోల మేనేజర్లను సంప్రదించాలన్నారు.

వరద బాధితులకు భారీ వితరణ

పలు సంస్థలు, వ్యక్తులు కలిసి రూ.34.45 లక్షల చెక్కు సీఎంకు అందజేత



సీఎం చంద్రబాబుకు చెక్కు అందచేస్తున్న డాక్టర్ రామసుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్‌హుస్సేన్, చిత్రంలో మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

రాయచోటిటౌన్, సెప్టెంబరు 12: విజయవాడ వరద బాధితులకు బాసటగా అన్నమయ్య జిల్లా వాసులు నిలిచారు. గురువారం మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకు చెందిన పలు సంస్థల యజమానులు, వ్యక్తులు రూ.34 లక్షల 45 వేల రూపాయల చెక్కును సీఎం సహాయనిధికి చంద్రబాబుకు అందచేశారు. ఈ సందర్భంగా అన్నమయ్య జిల్లా పరిధిలోని తంబళ్లపల్లె నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి రూ.15 లక్షలు, రాయచోటి నియోజకవర్గానికి చెందిన విశ్వం ప్రభాకర్‌రెడ్డి రూ.5 లక్షలు, సంబేపల్లె మండలంలోని నల్లగంగమ్మ తల్లి స్టోన్‌క్రషర్స్ రూ.5 లక్షలు, డాక్టర్ రామసుబ్బారెడ్డి రూ.5 లక్షలు, ప్రముఖ వైద్యులు, ఉర్దూ అకాడమీ మాజీ చైర్మన్, దివంగత డాక్టర్ దాదాసాహెబ్ కుమారుడు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ముస్తాక్‌హుస్సేన్ రూ.3 లక్షలు, రాయచోటిలోని శారద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ రూ.55 వేలు, సరస్వతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ వారు రూ.50 వేలు, ఆక్స్‌ఫర్డ్ పాఠశాల వారు రూ.20 వేలు, పోతులూరి వీరబ్రహ్మేంద్ర విద్యామందిర్ ఉన్నత పాఠశాల వారు రూ.15 వేలు, రాయచోటి పట్టణానికి చెందిన జే.వెంకట్‌రెడ్డి రూ.5 వేలు చొప్పున విరాళంగా అందజేశారు.

చెరుకూరి రవికుమార్ రూ.5 లక్షలు



మంత్రి నారా లోకేశ్‌కు చెక్కును అందిస్తున్న టీడీపీ యువ నాయకుడు చెరుకూరి రవికుమార్

పోరుమామిళ్ల, సెప్టెంబరు 12 : విజయవాడ వరద బాధితులకు టీడీపీ నాయకుడు కమ్మవారిపల్లెకు చెందిన చెరుకూరి రవికుమార్ రూ.5లక్షలు చెక్కును మంత్రి లోకేశ్‌కు అందించారు. గురువారం విజయవాడలోని సచివాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డితో పాటు ఆయన మంత్రి లోకేశ్‌ను కలిసి రూ.5లక్షలు చెక్కును అందించారు. అలాగే గురువారం విజయవాడ సెక్రటేరియట్ చాంబరులో చెక్కు అందించారు. అలాగే నియోజకవర్గ,కార్యకర్తలు ఎదుర్కొనే సమస్యలపై వివరించారు.

డీఎంహెచ్‌వోను సస్పెండ్ చేయాలి

ఆశా వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ నేతలు కల్పన, వేణుగోపాల్



సమావేశంలో మాట్లాడుతున్న కల్పన

కడప (మారుతీనగర్) సెప్టెంబరు 12: ఆశా కార్యకర్తలను అవమానకరంగా మాట్లాడుతూ బెదిరిస్తున్న డీఎంహెచ్‌వోను తక్షణమే విధుల నుంచి సస్పెండ్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు గుంటి వేణుగోపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కల్పన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆశా యూనియన్ నగర సమితి సమావేశంలో వారు మాట్లాడుతూ తమ సమస్యలపై డీఎంహెచ్‌వో నాగరాజుకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే ఆయన ఉద్యోగులు, ఆశా కార్యకర్తలను అవమానకరంగా వ్యాఖ్యలు చేస్తూ దాడికి పూనుకోవడం సరికాదన్నారు. తక్షణమే ఆయనను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై కలెక్టర్ స్పందించి ఆశాలపై సాగుతున్న వేధింపులను తక్షణమే ఆగేలా చూడాలన్నారు. లేదంటే దీక్షలకు పూనుకోవాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ నేతలు చంద్రశేఖర్, అనసూయ, అమ్ములు, శాంతమ్మ, రాణి, అనిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ సెంటర్ తనిఖీ




రంగసముద్రం సెంటరును తనిఖీ చేస్తున్న దృశ్యం

పోరుమామిళ్ల, సెప్టెంబరు 12 : మండలంలోని రంగసముద్రం విలేజ్ హెల్త్ సెంటరును జిల్లా టాస్క్‌ఫోర్స్ మెడికల్ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురువారం వారు ఈ సెంటర్‌ను తనిఖీ చేసి మాతా శిశు సంరక్షణకు సంబంధించి గర్భిణీలకు అన్ని రకాల సేవలు, చిన్నపిల్లలకు సేవలపై విచారించారు. స్కూలు పిల్లలకు ఆరోగ్య సేవలపై విచారణ చేశారు. కార్యక్రమంలో డీపీఎంవో శశిభూషణ్‌రెడ్డి, జిల్లా గణాంకాధికారి రమేశ్‌రెడ్డి, నారాయణ, హరి, రాజశేఖర్, శాంతికళ, మేరీయల్లాస, కరిష్మా, ఆరోగ్య విద్యాధికారి సాదు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కోదండరామాలయంలో తిరుమల లడ్డూలు

ఒంటిమిట్ట, సెప్టెంబరు 12 : ఆంధ్ర అయోధ్యగా పేరుగాంచిన కోదండరామాలయంలో తిరుమల లడ్డూలను టీటీడీ అధికారులు అందుబాటులో ఉంచారు. గతంలో నెలలో 2వ శనివారం, 4వ శనివారం మాత్రమే రామాలయంలో లడ్డూలు అందుబాటులో ఉండేవి. భక్తుల రద్దీ దృష్ట్యా టీటీడీ అధికారులు భక్తులకు అందుబాటులో ఉండేవిధంగా ఏర్పాటు చేశారు. 10 రోజులకోసారి కోదండరామాలయంలో 2500 లడ్డూలను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని టీటీడీ అధికారులు తెలిపారు. శుక్రవారం ఉదయం నుండి భక్తులు 50 రూపాయలు చెల్లించి లడ్డూలను తీసుకోవచ్చని టీటీడీ సిబ్బంది వినోద్ తెలిపారు.

రూ.3 లక్షలు పలికిన వినాయకుడి లడ్డు




లడ్డుతో ఓర్సు కుటుంబ సభ్యులు

చిన్నమండెం, సెప్టెంబరు 12: మండలంలోని కొత్తపల్లి పంచాయతీ శ్రీనివాసపురంలో వినాయక చవితి సందర్భంగా నెలకొల్పబడిన వినాయక ప్రతిమ వద్ద లడ్డు వేలంపాటను గురువారం నిర్వహించారు. ఈ పాటలో వినాయక స్వామి లడ్డును మూడు లక్షల రూపాయలకు ఓర్సు జయచంద్ర వేలం పాటలో దక్కించుకున్నారు. వినాయక లడ్డును దక్కించుకోవడంతో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు ఆయన కుటుంబాన్ని ఘనంగా సత్కరించారు.

గంజాయి ముఠా అరెస్ట్

బద్వేలుటౌన్, సెప్టెంబరు 12 : బద్వేలులో గుట్టుచప్పుడు కాకుండా గంజాయిని విక్రయిస్తున్న ముఠాను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 5 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు బద్వేలు అర్బన్ సీఐ రాజగోపాల్‌యాదవ్ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మైదుకూరు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా టాస్క్‌పోర్సు సిబ్బంది, ఎస్‌ఐలు సత్యనారాయణ, రవికుమార్ సిబ్బందితో కలసి పట్టణ పరిధిలోని చెన్నంపల్లె ఎస్టీ కాలనీ, కాశినాయన గుడిముందు గుట్టుచప్పుడుగా విక్రయిస్తున్న వారిని అరెస్ట్ చేశామన్నారు. వీరిలో బి.కోడూరు మండలానికి చెందిన ఓరుగంటి నరసింహులు, బద్వేలు పట్టణానికి చెందిన తిరుపతి, పొదిలిరాంబాబు, అల్లూరు సీతారామరాజు జిల్లాలోని జీకేవీధి మండలం, వంతెవాండ్లపల్లె గ్రామానికి చెందిన గుమ్మెళ్ల కామేశ్వరరావు, మూర్లచంటబ్బాయి ఉన్నట్లు వారు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి 5కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, వారిని రిమాండ్‌కు తరలిస్తున్నట్లు పేర్కొన్నారు.

కాసులు కురిపిస్తున్న దోస



- 60 రోజుల్లో పంట దిగుబడి ... టన్ను రూ.30 వేలు
- ముంబై, హైదరాబాద్, విజయవాడ, చెన్నై తదితర ప్రాంతాలకు ఎగుమతి

చిన్నమండెం, సెప్టెంబరు 12: జిల్లాలో రాయచోటి కరువు పరిస్థితులకు నిలయం. కరువు జిల్లాలో రైతులు ప్రధానంగా వర్షాధారం కింద వేరుశనగ, ఉలవ, కంది లాంటి పంటలపై ఆధారపడి జీవనం సాగించేవారు. అయితే బోరుబావులపై ఆధారపడిన రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపుతున్నారు. తక్కువ నీటితో డ్రిప్పు, సేద్య విధానాల ద్వారా ఉద్యానపంటలు మామిడి, సపోటా, జామతో పాటు పండ్ల తోటల పెంపకాలపై ఆసక్తి చూపుతున్నారు. జిల్లాలో కాసులు కురిపించే పంట ఏదైనా ఉందంటే టమోటా అని నిన్న మొన్నటి వరకు చెప్పే రైతులు ప్రస్తుతం దోస కూడా కరువు నేలపై కాసులు కురిపిస్తున్నట్లు చెబుతున్నారు. పంట కాల వ్యవధి 60 రోజులు. మంచి ధర ఉంటే రైతు ఇంట కాసులు కురిసినట్లే. ఈ క్రమంలో జిల్లాలో కొంతమంది రైతులు దోస పంటలు సాగు సాగు చేసి మంచి ఆర్థిక ఆదాయాన్ని పొందుతున్నారు. సంబేపల్లె మండలం పొన్నెలవాండ్లపల్లెకు చెందిన భాస్కర్‌రెడ్డి అనే రైతు చిన్నమండెం మండలం దేవగుడిపల్లె ప్రాంతంలో పొలం లీజుకు తీసుకొని 8 ఎకరాలు దోస పంట సాగు చేశాడు. 110 టన్నులు దిగుబడి వచ్చింది. టన్ను ధర రూ.30 వేలు పలకడంతో 60 రోజుల వ్యవధిలో 33 లక్షలు సంపాదించారు. ఒక ఎకరాకు 90 వేల నుంచి లక్షా పది వేల వరకు పెట్టుబడి పెట్టాడు. 8 ఎకరాలకు 10 లక్షల నుంచి 12 లక్షలు ఖర్చు చేసినా తక్కువ రోజుల్లో సుమారు 20 లక్షల ఆదాయం వచ్చినట్లు రైతు సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. అతి తక్కువ కాలంలో డబ్బులు సంపాదించడం దోస పంటతో సాధ్యమని రుజువు చేశారు. దోస పంటకు 20 రోజుల నుంచి 36వ రోజు వరకు పూత, పిందె దశకు మారే సమయంలో జడివానలు పడితే దిగుబడిపై పూర్తి స్థాయిలో ప్రభావం చూపుతాయి. ఇలా 36 రోజుల తర్వాత దిగుబడులు రావు. అలాగే కోత దశకు వచ్చినప్పుడు జడివానలు పడినా కాయలు చెడిపోయి రైతు దెబ్బతినే అవకాశాలు ఎక్కువ. ఇలా దోస పంట సరైన సమయంలో వర్షాలు పడినట్లయితే పూర్తిగా నష్టపోతారు.

నిలకడ లేని ధరలతో నష్టాలు వస్తాయి

నిలకడ లేని రేట్లతో జూదాన్ని తలపించేలా దోస పంటలు రేట్లు ఉంటాయి. మార్కెట్‌లో రెండు, మూడు రోజుల్లోనే కిలో మీద 5 నుంచి 15 రూపాయలు వ్యత్యాసాలు ఉంటాయని రైతులు తెలిపారు. రైతుల అదృష్టాన్ని బట్టి రేట్లు ఒక్కోసారి అధికంగానూ, ఒక్కోసారి స్వల్పంగానూ ఉంటాయంటున్నారు. చాలావరకు దోసకాయలు విజయవాడ, హైదరాబాద్, ముంబై, చెన్నై ఇలా దూర ప్రాంతాలకు ఎగుమతులు చేస్తారు. ఈ ప్రాంతాల్లో దిగుబడి ఎక్కువైనా వర్షాలు పడినా గిరాకీలు తగ్గిన రేట్లపై పూర్తి స్థాయిలో మార్పులు జరుగుతాయి.



తోటలో దోస కాయలను కోస్తున్న కూలీలు

దిగుబడి తగ్గినా, రేట్లు తగ్గినా నష్టం తప్పదు



గత ఏడు సంవత్సరాలుగా దోస పంట సాగు చేస్తూనే ఉన్నా. కానీ గత ఏడాది మాత్రం మంచి దిగుబడితో పాటు మంచి రేట్లు వచ్చాయి. గతంతో పోలిస్తే ఇప్పుడు పెట్టుబడులు కూడా ఎక్కువ అవుతున్నాయి. మల్చింగ్, మందుల పిచికారీ, డ్రిప్పు, ఎరువులు ఇలా ఎకరాకు దాదాపు 90 వేల నుంచి లక్షా 10 వేల వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. మంచి దిగుబడి వచ్చి రేట్లు ఉంటే మంచి ఆదాయం వస్తుంది. దిగుబడి తగ్గినా రేట్లు తగ్గినా పూర్తిగా నష్టపోతారు.

\- భాస్కర్‌రెడ్డి, రైతు

డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ అత్యంత ఆవశ్యకం



బీఎల్ఎస్ ప్రకాశరావును సన్మానిస్తున్న కళాశాల ప్రిన్సిపాల్

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: నేటి సమాజానికి డేటా సైన్స్, మిషన్ లెర్నింగ్ అనేవి అత్యంత ఆవశ్యకమైనవని ఇండియన్ స్టాటిస్టకల్ ఇనిస్టిట్యూట్ ప్రొఫెసరు బీఎల్ఎస్ ప్రకాశరావు తెలిపారు. గురువారం ఆర్ట్సుకళాశాలలో ఇండియన్ స్టాటిస్టకల్ ఇనిస్టిట్యూట్, ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబులిటీ అండ్ స్టాటిస్టిక్ సంయుక్త ఆధ్వర్యంలో డేటా సైన్స్ అండ్ మిషన్ లెర్నింగ్ అంశంపై నిర్వహించిన వర్క్‌షాపులో ఆయన మాట్లాడుతూ సాంకేతికత విస్తరించే కొద్దీ జనాభా పెరుగుదలకు అనుగుణంగా స్టాటిస్టిక్, ఇతర సాంకేతిక మాధ్యమాల అవసరం కూడా విపరీతంగా పెరుగుతోందన్నారు. ఆధునిక కాలంలో ఎన్నో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే సబ్జెక్టు స్టాటిస్టిక్స్ అని తెలిపారు. ఇండియన్ సొసైటీ ఫర్ ప్రాబబులిటీ అండ్‌స్టాటిస్టిక్స్ సంస్థ గౌరవాధ్యక్షుడు రిటైర్డ్ ప్రొఫెసరు రాజశేఖర్‌రెడ్డి ప్రసంగించారు. ఈ స మావేశానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ ఇటువంటి అవకాశాలు అందిపుచ్చుకుని వేగంగా ఎదిగేందుకు స్టాటిస్టిక్స్ వంటి సబ్జెక్టులు, ఐఎఫ్ఎస్, ఐఎస్‌పీఎస్ వంటి సంస్థలు ఉపయోగపడతాయన్నారు. అనంతరం ముఖ్యఅతిథికి కళాశాల యాజమాన్యం సత్కరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు మల్లేశ్వర్‌రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఈబీసీ పోర్టల్‌లో విద్యార్థుల వివరాలు



మాట్లాడుతున్న ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: డిగ్రీ చదివే విద్యార్థుల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయాలని ఆ దిశగా చర్యలను వేగవంతం చేయాలని వైస్‌చాన్సలర్ ప్రొఫెసరు క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం వైవీయూ అనుబంధ డిగ్రీకళాశాలల ప్రిన్సిపాల్స్, అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రియేట్ ఆటోమేటెడ్ పర్మినెంటు అకడమిక్ అకౌంట్స్ రిజిస్ట్రీ ఐడీల సృష్టిపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ విద్యావిధానం 2020 ప్రాముఖ్యత అనుసరించి విద్యార్థులందరికీ ఏబీసీ, ఏపీఏఏఆర్ నమోదును ప్రాధాన్యత అంశంగా తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ఉన్నత విద్యా మండలి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. విద్యార్థుల రిజిస్టరు ఐడీ భవిష్యత్తులో అత్యంత కీలకం కానుందన్నారు. కళాశాల విద్యార్థులకు సంబంధించి మార్కుల జాబితా, సర్టిఫికెట్లు అన్నీ ఈ ఐడీకే వ చ్చే అవకాశం ఉందన్నారు. ఇది విద్యార్థుల సర్టిఫికెట్లను నిల్వ చేసే బ్యాంకుగా మారనుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించే ఈ పోర్టల్ ఆవశ్యకత గుర్తించాలని రిజిస్ట్రార్ ఎస్.రఘునాథరెడ్డి అన్నారు. నూతన విద్యాసంబంధం సంస్కరణలకు అనుగుణంగా ఈ ప్రక్రియను వేగంగా చేపట్టాలన్నారు. కేంద్రరాష్ట్రప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతో అమలు చేస్తున్న ఈ కార్యక్రమన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో అసోసియేట్ ప్రొఫెసరు శ్రీనివాసులు, నానో టెక్నాలజీ విభాగ సహాఆచార్యులు డాక్టర్ విజయకుమార్, జిల్లాలోని అన్ని డిగ్రీకళాశాలల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

నకిలీ బంగారం కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

రాజంపేట టౌన్, సెప్టెంబరు 12 : నకిలీ బంగారం కేసులో ముగ్గురు నిందితులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు రాజంపేట పట్టణ సీఐ యల్లంరాజు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం జనగాన జిల్లా ఘణాపురం మండలం బుర్రక్కాయల గూడెం గ్రామానికి చెందిన తుమ్మల శ్రీధర్ రాజంపేట పట్టణ పోలీసుస్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదు చేశారు. రాజంపేట నియోజకవర్గం వీరబల్లె మండలం షికారుపాలెంకు చెందిన గోవింద గంగరాజు, రాణాఅరవింద్ పోవార్ అనుపతి అనే వ్యక్తులపై తెలంగాణ రాష్ట్రంలో ఓ నకిలీ బంగారు విషయంపై ఫిర్యాదు రావడంతో ఈ కేసు నమోదు చేశామన్నారు. వీరు బుర్రక్కాయల గూడెం తెలంగాణ రాష్ట్రంలో తిరుగుతూ తమది కేరళ అని, తాము జేసీబీ డ్రైవర్లమని ఇక్కడ పనిచేస్తుండగా 3 కిలోల బంగారం దొరికిందని, 10 లక్షలు డబ్బు తీసుకువస్తే బంగారు ఇస్తానని చెప్పి వాట్సాప్ ద్వారా వారి స్నేహితులైన వారికి వీడియోకాల్ ద్వారా చూపించి వారి వద్ద నుంచి 5 .60 లక్షల నగదు 2.24 లక్షలు విలువ చేసే ఫోన్లు తీసుకోవడం జరిగిందన్నారు. తీరా నకిలీ బంగారమని తెలియడంతో రాజంపేట నియోజకవర్గం సుండుపల్లెలో నిందితులు ఉండడంతో వారి ఫిర్యాదు మేరకు రాజంపేటలో కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు వారిని అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 4.45 లక్షలు నగదు, 3 ఐ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, వీరిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు.

ఓబులేశుకోన భూఆక్రమణపై ఆర్డీవో విచారణ



ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకటపతి, అధికారులు

ఒంటిమిట్ట, సెప్టెంబరు 12: మండల పరిధిలోని పెన్నపేరూరు రెవెన్యూ పరిధిలోని ఓబులేశు కోన సమీపంలో ప్రభుత్వ భూమిని ఆక్రమించి సాగుచేస్తున్న భూములను కడప ఆర్డీవో వెంకటపతి, తహశిల్దారు రమణమ్మ, సర్వేయర్ వేణుగోపాల్‌లు పరిశీలించారు. సర్వేనంబరు 621లో దాదాపు 90 ఎకరాలు ఆక్రమించి సాగు చేస్తున్న రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించారని స్థానికంగా ఉన్న కొంతమంది టీడీపీ నాయకులు ఫిర్యాదు చేయడంతో రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. పెన్నపేరూరు పరిధిలోని 90 ఎకరాల మేరకు ఆక్రమించారని వారు పేర్లను కూడా రెవెన్యూ అధికారులు నివేదిక ఆర్డీవోకు సమర్పించినట్లు సమాచారం. వైకాపా పార్టీకి చెందిన ఇరువురు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ భూమిని తమ ఆధీనంలో ఉంచుకుని సాగు చేస్తున్నారని గుర్తించామని రెవెన్యూ అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు జిల్లా ఉన్నతాధికారులకు నివేదిస్తామని తహశిల్దారు రమణమ్మ అన్నారు. కార్యక్రమంలో వీఆర్వో శ్రీనివాసులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు గండికోట నుంచి

మైలవరానికి నీరు విడుదల

కొండాపురం, సెప్టెంబరు 12: గండికోట ప్రాజెక్టు నుంచి శుక్రవారం మైలవరం జలాశయానికి నీరు విడుదల చేయనున్నట్లు డీఈ ఉమామహేశ్వర్లు తెలిపారు. గండికోట ప్రాజెక్టులో శుక్రవారం నీటిమట్టం 25 టీఎంసీలకు చేరుతుందని అందువల్ల మైలవరం జలాశయానికి వదలనున్నట్లు ఆయన తెలిపారు. కాగా ప్రస్తుతం సీబీఆర్‌కు 1500 క్యూసెక్కులు, పైడిపాలెం రిజర్వాయర్‌కు 770 క్యూసెక్కులు, వామికొండ, సర్వరాయసాగర్‌కు 700 క్యూసెక్కుల చొప్పున గండికోట ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నట్లు ఆయన తెలిపారు.గండికోట ప్రాజెక్టులోకి జీఎన్ఎస్ఎస్ కెనాల్ ద్వారా 10000 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉన్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో గురువారం సాయంత్రానికి 24.5 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు డీఈ తెలిపారు. కాగా గండికోట ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 26.85 టీఎంసీలు.

కనుల పండువగా వినాయక నిమజ్జనోత్సవం


నిమజ్జనంలో శంకరాపురం మహిళల కోలాటాలు

కడప (నాగరాజుపేట), సెప్టెంబరు 12: స్థానిక శంకరాపురం ఏఎస్‌వీజీ యూత్ అసోసియేషన్ వినాయక నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. విజయవాడను అతలాకుతలం చేసిన తుఫాను బాధితులకు సంఘీభావం తెలుపుతూ ప్రజల్లో చైతన్యం కలిగించే పాటలతో మహిళల కోలాటాలు, సాంస్కృతిక నృత్యాలు ప్రేక్షకులను అలరించింది. అందరిలా కాకుండా ఇలా భిన్నమైన ఆలోచనతో కోలాటం వేసిన మహిళలను అందరూ అభినందిస్తున్నారు.

అంబాభవాని నగర్‌లో అన్నదానం


అన్నదానం చేస్తున్న పుత్తా వెంకట సుబ్బారెడ్డి

కడప(రూరల్) సెప్టెంబర్ 12: అంబాభవాని నగర్‌లో వినాయక నిమజ్జనోత్సవాన్ని కమిటీ పెద్దలు శశిధర్ రెడ్డి, ఆర్‌సీ ఓబులరెడ్డి ఆధ్వర్యంలో కనుల పండువగా నిర్వహించారు. 40 డివిజన్ టీడీపీ నేతలు, మాజీ సర్పంచ్ పుత్తా వెంకటసుబ్బారెడ్డి అన్నదానం ప్రారంభించారు. గణేష్ నిమజ్జనం శోభాయాత్రలో యువతీ యువకులు, మహిళలు, చిన్నారులు సందడిచేశారు. రంగులు చల్లుకుని నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గణపతి వెంట నడిచారు. కార్యక్రమంలో కమిటీ నేతలు, సుబ్బరాయుడు, అంజి, ఏపీపీఆర్ ఎంఈఏ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి బండపల్లి నాగభూషణం, పోలీస్ సంఘం మాజీ కోశాధికారి ఉత్తమారెడ్డి, 50 డివిజన్ టీడీపీ నేతలు రామగంగిరెడ్డి, గడ్డం శ్రీనువాసులు తదితరులు పాల్గొన్నారు.

కొప్పర్తి కోసం పైపులైన్లు ధ్వంసం

పనులను అడ్డుకున్న గ్రామస్తులు ● ఆగ్రహించిన శేషయ్యగారిపల్లె ప్రజలు

ట్యాంకరుతో నీటిని సరఫరా చేసిన కాంట్రాక్టర్లు ● తాగునీటి పైప్‌లైన్ వేయాలని వేడుకోలు



శేషయ్యగారిపల్లె వద్ద జరుగుతున్న ఏపీఐఐసీ పైపులైను పనులు

చెన్నూరు, సెప్టెంబరు 12: కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కుకు తాగునీటిని తీసుకువెళ్లే పైపులైను ఏర్పాటులో శేషయ్యగారిపల్లెకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. పండగ పూటకూడా తాగునీటి కోసం బిందెలతో పరుగులెత్తాల్సి వచ్చింది. గ్రామస్తులు ఆగ్రహించడంతో చివరకు కాంట్రాక్టరే ట్యాంకర్‌తో నీటిని సరఫరా చేశారు. పైపులైను కొత్తగా వేసేందుకు ఎక్సకవేటర్‌తో గుంతలు తీస్తూ పాత పైప్‌లైన్‌ను ధ్వంసం చేయడంతోనే ఈ సమస్యలు మొదలయ్యాయని గ్రామస్తులు వివరిస్తున్నారు.

కొప్పర్తి మెగా ఇండస్ట్రియల్ పార్కుకు తాగునీటిని తీసుకువెళ్లాలన్న ఉద్దేశంతో నిర్వహించిన టెండర్లలో పెన్నానది నుంచి పైపులైను పనులు మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో కొద్దిరోజులుగా పైపులైను వేసేందుకు ఎక్సకవేటర్‌తో చిన్నమాచుపల్లె నుంచి శేషయ్యగారిపల్లె మీదుగా పనులు మొదలు పెట్టారు. గతంలో శేషయ్యగారిపల్లెకు వేసిన పైపులైను కొత్తగా వేసేందుకు ఎక్సకవేటర్‌తో గుంతలు తీస్తూ పాతవాటిని ధ్వంసం చేశారు. ఫలితంగా నాలుగు రోజులుగా శేషయ్యగారపల్లె ప్రజలకు తాగునీటి కష్టాలు మొదలయ్యాయి. గ్రామానికి ఎప్పుడో ఏర్పాటు చేసిన పైపులైన్‌ను ఏపీఐఐసీ పుణ్యమా అంటూ ధ్వంసం చేశారని గ్రామ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో గురువారం శేషయ్యగారిపల్లె వద్ద జరుగుతున్న పైపులైను పనులను ప్రజలు అడ్డుకున్నారు. పైగా నాలుగురోజులుగా వీరి నిర్వాకంతో తాగునీటి కష్టాలు మొదలయ్యాయని వాపోయారు. గతంలో ఉన్న పైపులైను పాడు చేసి మాకు తాగునీరు లేకుండా చేస్తారా అంటూ పైపులైను పనులు చేసే వ్యక్తితో వాగ్వాదానికి దిగారు. గ్రామస్తులు తిరగబడడంతో ఎక్సకవేటర్‌తో పైపులైను పనులు చేసే వ్యక్తి విషయం వారి మేనేజరుకు తెలపడంతో వారు ఓ ట్యాంకరుతో నీళ్లు తెచ్చి ప్రజలకు అందించారు. నాలుగు రోజులుగా నీరు లేక ఇబ్బందులు పడుతున్నామని ఇప్పుడేమో ఒక ట్యాంకరుతో నీళ్లు తెచ్చిస్తే మాకు సరిపోతాయా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు కొత్త పైపులైను ఏర్పాటు చేయాలని లేదంటే ఒప్పుకునేదిలేదన్నారు. తాగునీటి పైపులైను పగిలిన ప్రాంతంలో గుంతలు ఏర్పడి అక్కడ మురుగు నీటిగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.


పైపులు పగలడంతో మురికిగా మారిన నీరు

మాకు తాగునీరు లేకుండా చేశారు



నాలుగురోజులుగా పైపులైను పనులు చేశారు. గతంలో ఉన్న పైపులైను దెబ్బతినకుండా పైపులైన్ పనులు చేసుకోవాలని చెబితే వినలేదు. ఇష్టమొచ్చినట్లు చేశారు మేం అడ్డుకుంటే ఆ కాసేపు ఊరుకుంటారు. ఎవరూ లేని సమయం, రాత్రిళ్లు పనులు చేస్తున్నారు. వీరి నిర్వాకంతో గతంలో పైపులు పగిలాయి. మళ్లీ కొత్త పైపులు వేసేంత వరకు తాగునీటికి ఇబ్బందులేనా, అధికారులు స్పందించి జరిగే పనులు ఆపించి పగిలిన పైపులు బాగు చేయించి నీరందించాలి.

- ఈశ్వరయ్య, శేషయ్యగారిపల్లె నివాసి

నేలకొరిగిన ఉద్యమ శిఖరం

జిల్లాతో ప్రత్యేక అనుబంధం ● కడప ఉక్కు ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న ఏచూరి

ఉద్యమాల వేగుచుక్క సీతారాం ఏచూరి మరణం తీరనిలోటు

కడప (నాగరాజుపేట/సెవెన్‌రోడ్స్), సెప్టెంబరు 12: ఉద్యమ శిఖరం కామ్రేడ్ సీతారాం ఏచూరి గురువారం మధ్యాహ్నం ఢిల్లీ ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఉద్యమం అంటే ఏచూరి, ఏచూరి అంటే ఉద్యమం అనే విధానంలో నిరుపేదలతో మమేకమయ్యారు. 32 ఏళ్ల పాటు సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడిగా పనిచేసిన ఆయనకు కడప జిల్లాతో ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్నాయి. సీతారాం ఏచూరి కడప ఉక్కు ఉద్యమం, ఎన్‌ఆర్‌సీ ఉద్యమాల్లో పాల్గొన్నారు. వివరాల్లోకెళితే...

కామ్రేడ్ సీతారాం ఏచూరి మరణం సీపీఐఎంకే కాక మొత్తం వామపక్ష ఉద్యమానికి తీరని లోటని సీపీఐ(ఎం) పూర్వజిల్లా కార్యదర్శి బి.నారాయణ దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు.

సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర సంతాపం వ్యక్తం చేశారు. పేదల పక్షాన శ్రమ దోపిడీకి గురయ్యే వారి గొంతుకై పెద్దఅన్నలా నిరంతరం పోరాటాలు నిర్వహించిన కమ్యూనిస్టు దిగ్గజం సీతారాం ఏచూరి అని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి, మండల కార్యదర్శి ప్రసాద్ అన్నారు.


ఏచూరి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నేతలు

ఉద్యమాల వేగుచుక్క...

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: సీతారాం ఏచూరి ఉద్యమాల వేగుచుక్క అని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మిరాజా, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేశ్‌బాబు తెలిపారు. యూటీఎఫ్ భవన్ లో సీతారాం ఏచూరి మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ ఆయన చిత్రపటానికి నివాళుల ర్పించారు. యూటీఎఫ్ నేతలు నరసింహారావు, ఎస్వీరమణ, ఎజాస్ అహ్మద్, ఎం.ప్రభాకర్, చంద్రశేఖర్, గోపీనాధ్, చంద్రశేఖర్ కిరణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఏచూరి జీవితం ఒక అధ్యాయం

కమలాపురం రూరల్, సెప్టెంబరు 12: కామ్రేడ్ సీతారాం ఏచూరి జీవితం భారత రాజకీయాల్లో ప్రకాశవంతమైన అధ్యాయాల్లో ఒకటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు శ్రీనివాసులరెడ్డి అన్నారు. ఆయన మరణం లౌకిక ప్రజాస్వామ్య పురోగమనాలకు కూడా తీరని లోటన్నారు.

జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం తనిఖీ

కడప (క్రైం), సెప్టెంబరు 12: నగర శివార్లలోని జిల్లా పోలీసుశిక్షణ కేంద్రాన్ని గురువారం ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తనిఖీ చేశారు. శిక్షణ కేంద్రంలో సిబ్బందికి ఎలాంటి కోర్సుల్లో శిక్షణ ఇస్తున్నారో సిబ్బందికి శిక్షణ ఇచ్చే ఫ్యాకల్టీ వివరాలు డీటీసీ ఇన్‌స్పెక్టరు వినయ్‌కుమార రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. కంప్యూటరు ల్యాబ్, ప్రిన్సిపాల్ కార్యాలయం, పరేడ్ గ్రౌండ్, జిమ్ తరగతి గదులు పరిశీలించారు.

అందుబాటులో లేని ఎంఈఓలు : ఆర్ఎస్ఓ

పులివెందుల టౌన్, సెప్టెంబరు 12: స్థానిక కార్యాలయంలో ఎంఈఓలు అందుబాటులో ఉండడంలేదని రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు జగన్ మాట్లాడుతూ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయానికి ఆర్గనైజేషన్‌గా వినతిపత్రం ఇవ్వడానికి వెళితే ఆఫీసులో ఎవరూ లేరని ఆరోపించారు. మూడుగంటలు గడిచినా మండల విద్యాశాఖాధికారి రాకపోవడం గమనార్హమన్నారు. ఒక్క సీఆర్పీ కూడా అందుబాటులో లేడని ఇది విద్యాశాఖాధికారులకు సిగ్గుచేటన్నారు. ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలలు విచ్చలవిడిగా ఐఐటీ, నీట్ అక్రమ బోధన ఎటువంటి ఫిజికల్ ఎడ్యుకేషన్ కల్పించకుండా విద్యార్థులకు ఎటువంటి ప్లేగ్రౌండ్ లేకుండా పార్కింగ్ ప్లేస్, షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా ఫిట్‌నెస్ లేని బస్సుల్లో నడుపుతూ ఉంటే వాటిపై శ్రద్ధ వహించి చర్యలు తీసుకోవాల్సిన ఎంఈఓలు డ్యూటీకి డుమ్మా కొట్టడం విద్యాశాఖకు సిగ్గుచేటన్నారు. తక్షణమే వీరిపై జిల్లా అధికారులు క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు.

పంటలకు కషాయాలు వాడాలి

పెండ్లిమర్రి, సెప్టెంబరు 12: పురుగు, తెగుళ్ల నివారణకు ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో తయారుచేసిన కషాయాలు వాడాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు సాయిమల్లేశ్వరి, ప్రకృతి వ్యవసాయ జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ వసంతకుమారి తెలిపారు. చెన్నమరాజుపల్లెలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు కషాయాలపై అవగాహన సదస్సులు ఏర్పాటుచేశారు. ఘన, ద్రవ, బీజామృతం, విత్తన గుళికలు డెమో చేసి రైతులకు తెలియజేశారు. పురుగు, తెగుళ్ల నివారణకు కషాయాలు ఎలా వాడాలో వివరించారు. ఎన్‌ఎఫ్‌ఎఫ్ సందీప్‌కుమార్, ఏపీఎం వెంకటేశ్వర్లు, ఏపీసీఎన్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు చెల్లించాలి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: రాష్ట్రప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.శ్యాంసుందర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ కార్యాలయంలో జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 11వ పీఆర్సీ బకాయిలను, కరవు భత్యం బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. సీపీఎస్ ఉద్యోగులకు పెన్షనర్లకు కరువు భత్యం బకాయిని నగదుగా చెల్లించాలని కోరారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఖాదర్ బాషా, శ్రీనివాస రెడ్డి, నాయకులు రాంభూపాలరెడ్డి సుబ్బయ్య పాల్గొన్నారు.

అర్హులందరికీ సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

కడప (నాగరాజుపేట), సెప్టెంబరు 12: రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రుణాలు ఇవ్వాలని గొర్రెల మేకల పెంపకందారుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు యాదవ్ కోరారు. సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీలకు ఏ ఒక్కరికీ రుణాలు మంజూరు చేసిన దాఖలాలు లేవన్నారు. కూటమి ప్రభుత్వ మైనా సబ్సిడీ రుణాలు ఇచ్చి గొర్రెల కాపరుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. చెన్నారెడ్డి యాదవ్, గౌరవాధ్యక్షుడు బుర్రి రెడ్డయ్యయాదవ్, ప్రధాన కార్యదర్శి విజయ్, రాష్ట్ర నేతలు మల్లికార్జున, అయ్యవారయ్య, శ్రీనివాసులు, త్రివిక్రమ్, ఓబులేసు, నాగమల్లయ్య పాల్గొన్నారు.

ఉత్తమ సంగీత కళాకారున్ని కోల్పోయాం

కడప (నాగరాజుపేట), సెప్టెంబరు 12: వందలాది నాటకాలకు సంగీత సహకారం అందిస్తూ కళే ప్రాణంగా జీవించిన జి.రామసుబ్బయ్య ఇటీవల గుండెపోటుతో మరణించడం జిల్లా కళాకారులకు తీరని లోటని వైఎస్ఆర్ జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి అన్నారు. కడప రాజీవ్ కల్చరల్ క్లబ్‌లో రంగస్థల కళాకారులందరూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. నవోదయ సాంస్కృతిక కళామండలి అధ్యక్షుడు దాసరి సుధాకర్, దేవరశెట్టి గంగయ్య, రాజీవ్ కల్చరల్ క్లబ్ కార్యదర్శి బాల ఓబయ్య మాట్లాడుతూ ఆయన సంగీతం, మంచి పాటలు పద్యాలు రాస్తారని, కళారంగానికి ఎంతో సేవ చేశారన్నారు. కార్యక్రమంలో తబలిస్ట్ గంగయ్య, జేమ్స్ బాలు, గంగయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సికెదిన్నె, సెప్టెంబరు 12: మూలవంక 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని కడప రూరల్ సబ్‌డివిజనల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఉషోదయ తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తారన్నారు. మూలవంక, చిన్నకాంపల్లె, నాగిరెడ్డిపల్లె, రిమ్స్, ఐటీ పార్కు, గోర్లపల్లె, దర్బార్‌పేట, తెలుగుగంగ కాలనీ, క్రిష్ణాపురం సబ్‌స్టేషన్ పరిధిలో వినియోగదారులకు విద్యుత్తు అంతరాయం కలుగుతుందన్నారు.

ఈనెల 15కి ఈ-కేవైసీ పూర్తికావాలి

లింగాల, సెప్టెంబరు 12: ఈనెల 15వ తేదీ నాటికి ఈ-కేవైసీ చేయించుకోవాలని ఏఓ రమేష్ రైతులకు సూచించారు. వెలిదండ్ల రైతు సేవ కేంద్రాన్ని సందర్శించి గ్రామంలో జరుగుతున్న పంట నమోదు, ఈ-కేవైసీ కార్యక్రమాన్ని పరిశీలించారు. 5682 మంది రైతులకు 4429మంది రైతుల ఈ-కేవైసీ చేశారన్నారు. మిగిలిన రైతులు రైతుసేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి ఈ-కేవైసీ చేయించుకోవాలని సూచించారు.

వరిలో మెలకువలు లాభాలకు బాటలు

కమలాపురం రూరల్, సెప్టెంబరు 12: వరిలో మెలకువలు పాటిస్తే రైతులు అధిక లాభాలు పొందవచ్చని ఏడీఏ నరసింహారెడ్డి తెలిపారు. గురువారం గంగవరం గ్రామంలో పర్యటించి వరి పొలాలను పరిశీలించిన ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వరిపంటలో మెలకువలు తెలుసుకుని అధిక లాభాలు పొందాలన్నారు. పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు సూచనలు సలహాలు ఇచ్చారు. వ్యవసాయ విస్తరణ అధికారి దస్తగిరి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

బెల్ట్ షాపులు నిర్వహిస్తే కేసులు నమోదు

సింహాద్రిపురం, సెప్టెంబరు 12: అక్రమ మద్యం అమ్ముతున్నట్లు తెలిస్తే కేసులు నమోదు చేస్తామని సింహాద్రిపురం ఎస్ఐ తులసీ నాగప్రసాద్ పేర్కొన్నారు. అంకాళమ్మగూడూరులో కానాల గంగాధర్‌రెడ్డి ఇంటి వద్ద అక్రమ మద్యం అమ్ముతుండగా 27 బాటిళ్లు స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయించాలి

● బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నాగమల్లేష్

కడప (మారుతీనగర్) సెప్టెంబరు12: ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవడమే కాకుండా అందులో ప్రార్థనాలయం, గృహనిర్మాణాలు యధేచ్ఛగా సాగుతున్నాయని తక్షణమే ప్రభుత్వం స్పందించి నిర్మాణాలను నిలుపుదల చేయించాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మచ్చయ్యగారి నాగమల్లేష్ కోరారు. గురువారం బీసీ ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో విలేఖరులతో ఆయన మాట్లాడుతూ మైదుకూరు మండలం నంద్యాలంపేట సర్వేనెంబర్ 834-3లో సుమారు 11.21 సెంట్ల రాళ్ళగుట్టపేరుతో గల కోట్లాదిరూపాయ లు విలువైన ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. ఈ విషయమై జూలై 15న కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. అక్రమ నిర్మాణాల వెనుక ఓ మత పెద్ద, ఓ ప్రభుత్వ ఉద్యోగి వున్నారని ఆరోపించారు. తక్షణమే వారిపై తగు చర్యలు తీసుకుని ప్రభుత్వ భూమిని ఆ ప్రాంత పేద ప్రజలకు ఉపయోగ పడేలా చూడాలని కోరారు. సమావేశంలో బీసీ ఐక్యవేదిక రాష్ట్ర నేత విజయ్ గోపాల్, సభ్యులు హరి పాల్గొన్నారు.

దశలవారీగా వైద్యుల ఆందోళన

కడప (సెవెన్‌రోడ్స్), సెప్టెంబరు 12: జీఓ 85 ను వ్యతిరేకిస్తూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల సంఘం దశల వారీ ఆందోళన చేపట్టారు. గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కె.నాగరాజుకు వినతిపత్రం అందించారు. ఈ జీఓ ద్వారా తమ మూడేళ్ల సర్వీసుకు అర్థం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రెండు నెలలుగా జీఓను రద్దు చేయమని అధికారులు, ప్రజాప్రతినిధులకు అర్జీలు సమర్పించినా ఎటువంటి సమాధానం రాలేదని వైద్యులు నిరాశ వ్యక్తం చేశారు.


డీఎంహెచ్ఓకు వినతిపత్రం సమర్పిస్తున్న వైద్యులు

వరుస చోరీలు - నిద్రావస్థలో పోలీసులు


అర్ధరాత్రి సీసీ పుటేజీ

పులివెందుల టౌన్, సెప్టెంబరు 12: పట్టణంలో వరుస దొంగతనాలు జరుగుతున్నా పోలీసులు నిద్రావస్థలో ఉన్నట్లు ఆరోపణలున్నాయి. తాళాలు వేసిన ఇళ్లు, దుకాణాలే టార్గెట్‌గా చోరీలు జరుగుతున్నాయి. బాధితులు ఫిర్యాదులు చేయాలనుకున్నా మీ ఇంట్లో ఏం పోలేదు కదా అని పోలీసులు దబాయిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పోలీసులు నామమాత్రంగా కూడా గస్తీ చేయడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. పట్టణంలో వారం రోజుల్లో జరిగిన దొంగతనాలను పరిశీలిస్తే..

సెప్టెంబరు 8న మా ఊరి సినిమా హీరో మహేష్ ఇంట్లో రూ.10లక్షలు నగదు, 15తులాల బంగారు అపహరణకు గురైంది. బుధవారం పట్టణంలోని కోతి సమాధి వద్ద కుళాయమ్మ ఇంట్లో 18 తులాలు బంగారు నగలు, అర కిలో వెండి, రూ.70వేలు నగదు దొంగలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కుళాయమ్మ పిల్లల కోసం స్కూలుకు పోయి వచ్చేలోపు ఇంట్లో రెండు బీరువాలు పగలకొట్టి దోచుకెళ్లారని ఫిర్యాదు. గాయత్రీ కాలనీలో బంగారు నగదు, పాల్‌రెడ్డినగర్‌లోని ఓఇంట్లో పది తులాల బంగారు, రెండు లక్షల రూపాయల నగదు దోచుకెళ్లారు. శ్రీరామహాలు రూట్‌లోని జీవీకే సూపర్‌మార్కెట్‌లో అర్ధ రాత్రి ఇద్దరు మహిళలు, పురుషుడు చోరీకి యత్నం చేశారు. సీసీ పుటేజీలో రికార్డు అయినా ఇంత వరకు దొంగను పట్టుకోలేకపోయారు.

ప్రజలే గస్తీ తిరగాల్సి వస్తోంది

రాత్రివేళ దొంగల సంచారం ఎక్కువగా ఉండడంతో పట్టణవాసులే గుంపులుగా గస్తీలు తిరగాల్సి వస్తోంది. ఎప్పుడు ఎవరి ఇంట్లో దొంగలు పడతారో అన్న భయం పులివెందుల వాసుల్లో నెలకొంది. పోలీసులు తగు చర్యలు తీసుకుని దొంగతనాలు అరికట్టాలి.

- రాజు, పులివెందుల

'ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే'

వేంపల్లె, సెప్టెంబరు 12: వైసీపీ, టీడీపీ ప్రభుత్వాల నిర్లక్ష్యంతో పేదల ఇళ్ల నిర్మాణం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ నేత తులసిరెడ్డి అన్నారు. గురువారం వేంపల్లెలోని పేదల ఇళ్ల నిర్మాణ కాలనీని సందర్శించిన ఆయన మాట్లాడుతూ 1975లో నాటి ప్రధాని, కాంగ్రెస్ అగ్రనేత ఇందిరాగాంధీ 20సూత్రాల ఆర్థిక కార్యక్రమం కింద అందరికీ ఇళ్లు సూత్రాన్ని చేర్చి పేదలకు ఇళ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమం ప్రారంభించారన్నారు. అప్పటి నుచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధపేర్లతో పేదలకు ఇళ్లు నిర్మిస్తున్నాయన్నారు. ప్రత్యేకించి జగన్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. వన్ టైం సెటిల్‌మెంట్ పేరుతో అప్పటికే నిర్మించి ఇచ్చిన ఇళ్లపై రూ.5వేల కోట్లు పేదల నుంచి వసూలు చేసిందన్నారు. అమర్‌నాథ్‌రెడ్డి, రామకృష్ణ, ఉత్తన్న, సుబ్బరాయుడు, వెంకటేశ్, నాగరాజు, వినయ్ పాల్గొన్నారు.

జగన్ సాధారణ ఎమ్మెల్యే మాత్రమే

టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గోవర్దనరెడ్డి

కడప (ఎడ్యుకేషన్), సెప్టెంబరు 12: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రస్తుతం సాధారణ ఎమ్మెల్యే మాత్రమేనని టీడీపీ రాష్ట్రకార్యనిర్వాహక కార్యదర్శి ఎస్.గోవర్ధనరెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒక ఎమ్మెల్యే స్థాయి వ్యక్తికి భద్రత పెంచాలని కోర్టుకు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. భద్రత కోసం తనపై తానే దాడి చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. జగన్ ఎస్కార్ట్ విషయంలో న్యాయస్థానం ఆలోచించాలని కోరారు. ఎవరికైనా పదవి పోయిన తరువాత భద్రత తగ్గిస్తారన్నారు. అయితే జగన్ తనకు ప్రాణహాని ఉంది, భద్రత పెంచాలని కోర్టుకు వెళ్లడం దారుణమన్నారు. ఆర్థిక నేరారోపణలు ఉన్న జగన్‌కు భద్రత కల్పిస్తే క్రిమినల్స్ కూడా తమకు భద్రత కావాలని అడిగే ప్రమాదం ఉందన్నారు. జగన్‌కు ప్రతిపక్ష హోదా లేకపోయినా కూటమి ప్రభుత్వం జడ్‌ప్లస్ భద్రత కల్పించిందన్నారు.

అదుపు తప్పిన స్కూల్ వ్యాను

● తప్పిన ప్రమాదం



గండికోటలో కొండలోకి దూసుకెళ్లిన వ్యాన్

జమ్మలమడుగు, సెప్టెంబరు 12: జమ్మలమడుగు మండలంలోని గండికోట గ్రామంలో ప్రధాన రోడ్డు పక్కన గురువారం పాఠశాల వ్యాను అదుపు తప్పింది. గండికోట నుంచి జమ్మలమడుగు పట్టణానికి చెందిన ప్రైవేటు పాఠశాల బస్సు అదుపు తప్పి బ్రేక్ ఫెయిల్ కావడంతో కొండలోకి వెళ్లినట్లు వ్యాను డ్రైవర్ పోలీసులకు తెలిపాడు. ఘటనా స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించారు. ఏది ఏమైనా భారీ ప్రమాదం తప్పినది. స్కూల్ వ్యానులో ఉన్న విద్యార్థులకు స్వల్ప గాయాలైనట్లు పోలీసులు తెలిపారు.

ఈ క్రాప్ బుకింగ్‌కు రేపు చివరి రోజు

కాశినాయన సెప్టెంబరు12: ఈక్రాప్ బుకింగ్ శనివారంతో గడువు ముగుస్తుందని రంపాడు గ్రామసచివాలయ వీఏఏ వరకుమార్ తెలిపారు. రైతులు ఎవరైనా ఉంటే గడువుముగిసేలోపు పంట నమోదు చేయించుకోవాలని కోరారు. కార్యక్రమం లో భాగంగా శుక్రవారం ఓబుళాపురం గ్రామలో ఈక్రాప్ బుకింగ్ చేస్తున్నామని రైతులు పట్టాదారు పాస్‌పుస్తకం, ఆధార్‌కార్డు,ఫోన్ తీసుకొని పొలందగ్గరకు రావాలని కోరారు. 15వతేదీ నాటికి ఇంకా చేయించ ఏకోనివారు ఎవరైనా మిగిలిఉంటే అన్నిఆధారాలతో గ్రామ సచివాలయానికి రావాలని కోరారు.

నిరుపయోగంగా కూరగాయల మార్కెట్లు

● రోడ్లకు ఇరువైపులా మార్కెట్ వ్యాపారులు ● ట్రాఫిక్‌కు ఇబ్బందులు

జమ్మలమడుగు, సెప్టెంబరు 12: జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో రెండు కూరగాయల మార్కెట్లు అలంకారప్రాయంగా మారి వ్యాపారులు, ప్రజలకు నిరుపయోగంగా మారాయి. ప్రధానంగా మెయిన్ కూరగాయల మార్కెట్ గతంలో ఎత్తైన ప్రదేశంలో నిర్మించడం వలన వ్యాపారులు అక్కడ వ్యాపారం చేయడానికి మొగ్గు చూపలేదు. ఎత్తులో ఉండడం వలన ప్రజలు, వ్యాపారులు, వృద్ధులు పైకి వెళ్లలేక నిరుపయోగంగా మారిందని కూరగాయల మార్కెట్ వ్యాపారులు వాపోతున్నారు. కొంత కాలం వ్యాపారులంతా పైభాగంలో ఉన్నప్పటికీ అక్కడే ఏర్పాటు చేసినా ప్రజలు రాకపోవడంతో వ్యాపారులంతా రోడ్లకు ఇరువైపులా ఏర్పాట్లు చేసుకున్నారు. జమ్మలమడుగు పట్టణంలో కూరగాయల మార్కెట్ అంటే ఎక్కడ అనే పరిస్థితి ఏర్పడిందని ప్రజలు చెప్పుకుంటున్నారు. మెయిన్ మార్కెట్‌లో ఎదురుగా వ్యాపారాలు పెట్టుకోవడం వలన రోడ్డుపై వాహనాలు నిలుపడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది. అలాగే పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో చిన్న చిన్న కూరగాయల వ్యాపారులు ఏర్పాట్లు చేసుకున్నారు. నారాపురం వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపాన సంజాముల మోటు, కన్నెలూరు మోటు, తాడిపత్రి రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా కూరగాయల వ్యాపారులు ఏర్పాట్లు చేసుకున్నారు. అలాగే సబ్‌జైలు ఎదురుగా పలుచోట్ల ఏర్పాటు చేశారు. అలాగే మరికొంతమంది వ్యాపారులు ఆటోల్లో పట్టణమంతా తిప్పుతున్నారు. ఇలాంటి దుస్థితిలో జమ్మలమడుగు కూరగాయల మార్కెట్ (మెయిన్) వద్ద వ్యాపారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అలాగే సంజాముల మోటులో మినీ కూరగాయల మార్కెట్ కరోనా సమయంలో నిర్మించారు. అక్కడ నిర్మించినప్పటికీ వ్యాపారులు అక్కడికి ఎవరూ రాకపోవడం నిరుపయోగంగా మారింది. అదే ప్రాంతంలో రోడ్డుకు ఇరువైపులా కొంతమంది స్థలాలు బాడుగలకు తీసుకుని వ్యాపారం కొనసాగిస్తున్నారు. ఇదంతా మున్సిపాలిటీలో గేటు డబ్బులు వసూలు చేసేవారికి మాత్రమే లాభదాయకంగా ఉందని ప్రజలు, వ్యాపారులు వాపోతున్నారు. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలో కూరగాయల మార్కెట్లు అనేకం వెలుస్తున్నా అధికారుల నియంత్రణ లేకపోవడం, ధరలు విచ్చలవిడిగా ఎవరికి తోచిన వారు విక్రయించడం జరుగుతోంది. ఇప్పటికైనా జమ్మలమడుగు మున్సిపాలిటీ అధికారులు, పాలకులు చర్యలు తీసుకుని నిరుపయోగంగా మారిన కూరగాయల మార్కెట్లపై దృష్టి సారించాలని, కూరగాయల మార్కెట్ వ్యాపార సముదాయాలు వినియోగంలోకి తేవాలని పలువురు కోరుతున్నారు.



కూరగాయల మార్కెట్ రోడ్డులో ఇరువైపులా వాహనాల ట్రాఫిక్



సంజాముల మోటులో ఏర్పాటు చేసిన మినీ మార్కెట్-2

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ఖాజీపేట, సెప్టెంబరు 12: మండల పరిధిలో అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను సీఐ మోహన్ పట్టుకున్నారు. మిడుతూరు గ్రామ సమీపంలో పెన్నా నది నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో ఆమేరకు పోలీసులు దాడి చేసి పట్టుకోగా రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుబడ్డాయి. కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరైనా ఇసుకను అక్రమంగా తరలిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు.

డీఐజీని కలిసిన రితీశ్‌కుమార్‌రెడ్డి

బద్వేలుటౌన్, సెప్టెంబరు 12 : బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ను గురువారం ఆకస్మికంగా తనిఖీచేసిన కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్‌ను బద్వేలు నియోజకవర్గ సమన్వయకర్త రితేష్‌కుమార్‌రెడ్డి కలసి శాలువా పూలమాలలతో సత్కరించారు. ఆయనతో పాటు పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు నియోజకవర్గ చేనేత కన్వీనర్‌గా సీతారామయ్య



మైలవరం, సెప్టెంబరు 12 : భారతీయ జనతా పార్టీ జమ్మలమడుగు చేనేత అసెంబ్లీ కన్వీనర్‌గా మైలవరం మండలం వేపరాలకు చెందిన కాటా సీతారామయ్యను నియమించినట్లు బీజేపీ మండలాధ్యక్షుడు నగళ్లపాటి శ్రీనివాసులు గురువారం తెలిపారు. జిల్లా చేనేత సెల్ కన్వీనర్‌వెంకటేశ్వర్లు సమక్షంలో బీజేపీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి జయలక్ష్మీ నియామక పత్రాన్ని సీతారామయ్యకు అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు పాములేటి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ లీజుకు వేలం

మున్సిపాలిటీకి 1.75 కోట్లు ఆదాయం

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 12 : మున్సిపల్ అనిబిసెంట్ హైస్కూలులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌ను 45 రోజుల పాటు లీజుకు ఇచ్చేందుకు గురువారం మున్సిపల్ కార్యాలయంలో వేలం పాటలు జరిగాయి. ఈ వేలం పాటలను కమిషనర్ రఘునాధరెడ్డి, ఆర్వో శ్రీనివాసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. మూడు సంవత్సరాల సరాసరి ఆదాయాన్ని లెక్కకట్టి 1.20 కోట్లు సర్కారువారి పాట తో వేలం పాటను ప్రారంభించారు. దాదాపు 18 మంది ఎగ్జిబిషన్ లీజు వేలంలో పాల్గొన్నారు. అందులో ఆర్‌వీ చలపతి 1.75 కోట్లకు అత్యధికంగా వేలం పాట పాడి లీజు దక్కించుకున్నారు. మున్సిపల్ గెజిట్ ప్రకారం ఎగ్జిబిషన్ ఎంట్రీ ఫీజు పెద్దలకు 25 రూపాయలు, పిల్లలకు 15 రూపాయలు మాత్రమే వసూలు చేయాలి. అలాగే సైకిల్‌కు 5రూపాయలు ,స్కూటరుకు 10 రూపాయలు, కార్లకు 20 రూపాయలు మాత్రమే వసూలు చేయాల్సి వుంటుంది. కాగా 2021లో డీవీ భాస్కర్ కోటి రూపాయలకు పాట పాడి నేటికి 7.10 లక్షలు బకాయి చెల్లించలేదు. 2022 లోపాతకోట బలరామిరెడ్డి 1.42 కోట్లకు పాటపాడి జీఎస్టీతో కలిపి 30.06 లక్షలు బకాయి వున్నారు. 2023లో 1.17కోట్లుకు వెంకటరామిరెడ్డి పాటపాడి రూ.5.66 లక్షలు బకాయి వున్నారు.వీరికి అనేక మార్లు నోటీసులు ఇచ్చినా స్పందించలేదని వీరిపై కోర్టులో కేసు వేస్తున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

ఉత్సాహంగా సాగిన ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 12: ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ఉత్సాహంగా ప్రారంభం అయ్యాయి. 2024-25 సంవత్సరానికి జార్జిక్లబ్‌లో అండర్-19 విభాగంలో బ్యాడ్మింటన్, ఫెన్సింగ్, షూటింగ్, యోగాలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించారు. ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా 100 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జార్జి క్లబ్ కార్యదర్శి పురుషోత్తం, ఎస్‌జీఎఫ్ సంయుక్త కార్యదర్శి విజయప్రసాద్ రెడ్డి, బ్యాడ్మింటన్ అంతర్జాతీయ అంపైర్ జిలానీబాషా, వ్యాయామ ఉపాధ్యాయులు రాఘవ, హసీనా, అరుణకుమారి, చంద్రావతి పాల్గొన్నారు.

18 మందికి బీసీజీ వ్యాక్సిన్

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 12 : బీసీజీ వ్యాక్సిన్ 18 మందికి వేసినట్లు టీబీ కో ఆర్డినేటర్ శంకర్ తెలిపారు. గురువారం 6 సచివాలయాల్లో క్షయ వ్యాధి నివారణకు ముందు జాగ్రత్త చర్యలో ఆయన తగు సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్‌రాజారత్నం, సీఓ ఎంవీ సుబ్బారెడ్డి, ఐబీహెచ్‌బీ సిద్ధారెడ్డి, ఏఎన్‌ఎంలు రెబకా, జ్యోతి, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీకి ఏపీలో భవిష్యత్తు లేదు

జగన్ రాజకీయ అజ్ఞాని : వరద



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు , సెప్టెంబరు 12 : వైసీపీకి ఏపీలో ఇక భవిష్యత్తు లేదని జగన్ ఒక రాజకీయ అజ్ఞానిగా విమర్శలు ఉన్నాయని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు. గురువారం స్థానిక టీడీపీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు విపత్కర పరిస్థితులను ఎదుర్కొని సహాయ కార్యక్రమాలు దగ్గరుండి పర్యవేక్షిస్తుంటే జగన్ బురదరాజకీయాలు చేయడం హేయమైన చర్య అన్నారు. ఇంతకాలం పరదాల మాటున దాక్కొని వున్న జగన్ చంద్రబాబు దెబ్బతో జనంలోకి ఒక్కరోజైనా రాగలిగాడన్నారు. వేల కోట్ల రూపాయలకు పడగలుఎత్తిన జగన్, ఆయన పార్టీ నాయకులు విజయవాడ బాధితుల కోసం ఒక్కరూపాయ సహాయం అందజేయలేదన్నారు. రాష్ట్రంలో అన్ని శాఖల అధికారులు అక్కడ పునరావస చర్యలు చేపడతావుంటే జగన్ నీచరాజకీయాలు చేయడం దౌర్భాగ్యమన్నారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి బెజవాడ వరదలగురించి ప్రభుత్వంపై చేసిన విమర్శలు అర్థరహితమైనవన్నారు. మాజీ మున్సిపల్ ఛైర్మెన్ వీఎస్ ముక్తియార్ మాట్లాడుతూ జగన్, రాచమల్లు లాంటి వారు ప్రజలను ఎలా ఆదుకోవాలో చంద్రబాబును చూసి నేర్చుకోవాలన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు మాజీ కౌన్సిలర్ బాబయ్య పాల్గొన్నారు.

వరదబాధితుల కోసం బీసీ నేతల సహాయ కార్యక్రమాలు

మూడు లక్షల విలువైన దుస్తులు, సామగ్రి సేకరణ


నేడు విజయవాడలో పంపిణీ కి తరలింపు



దుస్తులు, నిత్యావసరాలతో బీసీ నాయకులు

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 12 : విజయవాడ వరదబాధితుల కోసం ప్రొద్దుటూరు బీసీ ప్రజా చైతన్య సమాఖ్య ఆధ్వర్యంలో సహాయ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆ సంస్థ అధ్యక్షుడు బొర్రా రామాంజనేయులు తెలిపారు. గురువారం సాయంత్రం బీసీ కార్యాలయంలో వారు విలేకరుల సమావేశం లోమాట్లాడుతూ నాలుగు రోజులుగా పట్టణంలో వ్యాపార, వాణిజ్య సముదాయాలు, ఆసుపత్రులు, వైద్యులు దాతలనుంచి దాదాపు మూడు లక్షల మేరకు విరాళాలు సేకరించామన్నారు. ఆ డబ్బుతో వరదబాధితుల కోసం కొత్త దుస్తులు, దుప్పట్లు, టవళ్లు కొనుగోలు చేశామన్నారు. మండి మర్చంట్ వ్యాపారులు ఇచ్చిన నిత్యావసర సామగ్రిని ప్యాక్ చేసి వాటిని కలిపి దాదాపు 500 కుటుంబాలకు స్వయంగా ఇక్కడి నుంచి లారీలో తీసుకెళ్లి బాధితలుకు అందజేయన్నుట్లుతెలిపారు. కార్యక్రమంలో బీసీ నేతలు జీసీ పుల్లయ్య, గిద్దలూరు మల్లికార్జున ప్రభుకుమార్, బత్తల శ్రీను, వెల్లెపు శ్రీనివాసులు ,సుంకరవేణు ,మాడి శెట్టి ప్రతాప్,వజ్జల క్రిష్టయ్య, గోపవరం అంజి, మైలగానీ శ్రీనివాసులు. వేల్పుల భాస్కర్, కాటం కిరణ్, పోసా ఆదినారాయణ ,నన్నురు మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సేవలో డీసీసీ బ్యాంక్



సమావేశంలో మాట్లాడుతున్న మేనేజర్ శ్రావణి

ముద్దనూరు సెప్టెంబరు12: రైతులు, ప్రజా సేవలో డీసీసీ బ్యాంకు ముందుకు దూసుకెళుతోందని బ్యాంక్ మేనేజర్ శ్రావణి పేర్కొన్నారు.స్థానిక డీసీసీబీలో గురువారం ఖాతాదారుల సమావేశం నిర్వహించారు. అందులో భాగంగా బ్యాంక్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ ముద్దనూరులో నూతన డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బ్యాంకులో పొదుపు ఖాతాలు, రికరింగ్ డిపాజిట్‌ల పై కార్పొరేట్ బ్యాంకు కన్నా అత్యధిక వడ్డీ ఇస్తుందన్నారు.15 సంవత్సరాలలోపు పిల్లలకు ప్రత్యేక పథకాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మేరిపద్మిని,స్టాఫ్ అసిస్టెంట్ రామానుజులరెడ్డి, నవీన్‌కుమార్ ,ఖాతాదారులు పాల్గొన్నారు.

వినాయక చవితి ఉత్సవాల్లో బండలాగుడు పోటీలు



బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న రితీశ్‌కుమార్‌రెడ్డి

బద్వేలు రూరల్, సెప్టెంబరు 12 :సిద్దవటం రోడ్డులోని బీఎస్ఎన్ఎల్ ఆఫీసు సమీపంలో రామాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకుని ఉత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ఎన్జీవో కాలనీలో బండలాగుడు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను టీడీపీ యువనేత రితీష్‌కుమార్‌రెడ్డి ప్రారంభించారు. బండలాగుడు పోటీల్లో జిల్లాలోని చౌటపల్లెకు చెందిన మార్తాలచంద్ర ఓబుల్‌రెడ్డి ఎడ్లు రూ.70,116 మొదటి బహుమతి దక్కించుకున్నాయి. ఈ బహుమతి ప్రముఖ రైల్వే క్లాస్-1 కాంట్రాక్టరు మంచూరు సూర్యనారాయణరెడ్డి ప్రకటించి అందించారు. రెండో బహుమతి నంద్యాలజిల్లాకు చెందిన గుంపురమందిన్నెకు చెందిన కె.రాజగోపాల్‌రెడ్డి ఎడ్లు రూ.50116లు దక్కించుకోగా క్లాస్ 1 రైల్వేకాంట్రాక్టు అరవ శ్రీనివాసులరెడ్డి అందించారు. మూడో బహుమతి చౌటపల్లెకు చెందిన చంద్ర ఓబులరెడ్డి ఎడ్లు రూ.40116 దక్కించుకోగా గాజులపల్లె వెంకటరమణారెడ్డి రెడ్డిచికెన్ సెంటరు యజమాని అందించారు. నాలుగో బహుమతి ప్రొద్దుటూరు పట్టణం వైఎంఆర్‌కాలనీకి చెందిన దార్శల గురివిరెడ్డి ఎడ్లు రూ.30116లు దక్కించుకోగా దేవిరెడ్డి రాజారెడ్డి అందించారు. ఐదో బహుమతి జిల్లాలోని బాలుగారిపల్లెకు చెందిన ఇందిరెడ్డి రమణరెడ్డి ఎడ్లు రూ.20116దక్కించుకోగా ఝాన్సీ యాదవ్ అందించారు. ఆరో బహుమతి ప్రొద్దుటూరు పట్టణం పెన్నానగర్‌కు చెందిన అక్బర్ ఎడ్లు రూ.10116 దక్కించుకోగా క్లాస్1 కాంట్రాక్టరు మాచునురు రమణారెడ్డి బహుమతి అందించారు.

అంగన్ వాడీ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

దరఖాస్తుకు 17 ఆఖరు తేది, 28న ఇంటర్వ్యూలు

ప్రొద్దుటూరు, సెప్టెంబరు12 : ప్రొద్దుటూరు ఐసీడీఎస్ అర్బన్, రూరల్ ప్రాజెక్టుల పరిధిలో ఖాళీగా వున్న అంగన్‌వాడీ వర్కర్, అంగన్‌వాడీ హెల్పర్ పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని అర్బన్ రూరల్ ప్రాజెక్టు సీడీపీవోలు హైమావతి అరుణ తెలిపారు. సెప్టెంబరు 17 తేదీలోపల అర్బన్ రూరల్ ప్రాజెక్టు కార్యాలయాల్లో దరఖాస్తులు అందజేయాలన్నారు. సెప్టెంబరు 28న ఐసీడీఎస్ కడప పీడీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు వుంటాయన్నారు. అంగన్‌వాడీ వర్కరు పదో తరగతి, హెల్పరుకు కనీస విద్యార్హత ఏడో తరగతి ఉత్తీర్ణత అయివుండాలన్నారు. పది మార్కుల ఆధారంగా 50 శాతం మార్కులు, ప్రీస్కూలు ట్రైనింగ్ అయినవారికి మరో 5 మార్కులు వితంతువు అయితే మరో 5 మార్కులు,మైనర్ పిల్లలుంటే మరో 5 మార్కులు, అనాథలైతే 10 మార్కులు, విభిన్న ప్రతిభావంతులకు 5 మార్కులు ,ఇంటర్వ్యూకు 20 మార్కులు వుంటాయన్నారు. మొత్తం 100 మార్కులలో ఎవరికి అధిక శాతం మార్కులు వస్తే వారు మాత్రమే అర్హులవుతారన్నారు. ప్రొద్దుటూరు అర్బన్ ప్రాజెక్టు పరిధిలో సుబ్బిరెడ్డి కొట్టాల -1 (అంగన్‌వాడీ వర్కర్ - బీసీ- సీ), గోకుల్ నగర్ -2 (అంగన్‌వాడీ హెల్పర్- ఎస్సీ), ఆంధ్రకేసరి రోడ్డు (అంగన్‌వాడీ హెల్పర్- ఓసీ), ప్రొద్దుటూరు రూరల్ ప్రాజెక్టు పరిధిలో మూలవారిపల్లె -(అంగన్‌వాడీ వర్కరు - ఎస్సీ), మూలవారిపల్లె -(అంగన్‌వాడీ హెల్పర్- ఎస్సీ), అమృతనగర్- అంగన్‌వాడీ హెల్పర్- బీసీ-సీ), కామనూరు- (అంగన్‌వాడీ హెల్పర్- బీసీ-డి),ఆచార్ల కాలనీ -అంగన్‌వాడీ హెల్పర్- ఓసీ),చౌడూరు - (అంగన్‌వాడీ హెల్పర్ - ఈడబ్ల్యూఎస్), తాళ్ళమాపురం- (అంగన్‌వాడీ హెల్పర్- ఈడబ్ల్యూఎస్), నంగనూరు పల్లె - (అంగన్‌వాడీ హెల్పర్ - బీసీ-బీ), ఈశ్వర్‌రెడ్డి నగర్ - (అంగన్‌వాడీ హెల్పర్- ఎస్సీ), దొరసానిపల్లె - (అంగన్‌వాడీ హెల్పర్ - బీసీ-బీ), రాజుపాళెం మండలం గాదెగూడూరు - (అంగన్‌వాడీ హెల్పర్ - ఈడబ్ల్యూఎస్), వెలవలి -2 (అంగన్‌వాడీ వర్కరు - ఓసీ), వెలవలి-1 (అంగన్‌వాడీ హెల్పర్-బీసీ-ఈ),టంగుటూరు-4 (అంగన్‌వాడీ హెల్పర్- ఓసీ) పోస్టులు ఖాళీలువున్నాయన్నారు. ఏ పోస్టుకు ఏ రిజర్వేషన్ కేటగిరికి కేటాయించారో వారే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

మద్యం, డ్రగ్స్‌ను నిషేధించాలి

ప్రొద్దుటూరు, సెప్టెంబరు 12 : మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోవడానికి కారణమైన మద్యం, డ్రగ్స్, గంజాయి, ఇంటర్నెట్, యూట్యూబ్‌లలో సెక్స్ వీడియోలపై ఉక్కుపాదం మోపాలని, వాటని సమూలంగా నిషేధించే దిశగా ప్రభుత్వాలను ఆదేశించాలని సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ డీవై చంద్రచూడ్‌కు ప్రతి పౌరుడు లేఖలు పంపాలని చైతన్య మహిళా సంఘం జిల్లా కన్వీనర్ ఎం పద్మ పిలుపునిచ్చారు. స్త్రీలపై జరుగుతున్న అత్యాచారాలు - వాటికి కారణాలుపై గురువారం స్థానిక వేదవ్యాస డిగ్రీ కళాశాలలో అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ సమావేశంలో కాలేజీ ప్రిన్సిపాల్ నాగేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం పోస్టర్లు విడుదల

బి.కోడూరు, సెప్టెంబరు 12 : మండల పరిధిలోని బి.కోడూరు ప్రభుత్వ పాఠశాలలో గురువారం ఎంపీడీవో భాస్కర్‌రావు, వైద్యాధికారి వినీత్‌కుమార్ రాజు ఆధ్వర్యంలో నులిపురుగుల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ 3 నుంచి 19 ఏళ్ల పిల్లలకు 400 ఎంజీ మాత్రను మింగించాలని తెలిపారు. అలాగే ఈ నెల 17న తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్రలను మింగాలని వారు తెలిపారు. సీహెచ్‌ఓ నాగమణి, హెల్త్ సూపర్‌వైజరు జాన్‌విలియం, ఏఎన్‌ఎం, ఆశా, అంగన్వాడీ పాల్గొన్నారు

ఆక్రమణలను తొలగించి చెరువును నీటితో నింపండి



తహసీల్దార్‌కు ఫిర్యాదు చేస్తున్న రైతులు

మైదుకూరు రూరల్ ,సెప్టెంబరు 12 : మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ గతంలో చెరువులను నింపేందుకు శాశ్వత జీవోను తీసుకొని వచ్చిన విషయం అందరికి తెలిసిందే. కానీ మున్సిపాలిటీ పరిధిలోని శెట్టివారిపల్లె చెరువుకు తెలుగు గంగ జలాలు వస్తున్న నేపథ్యంలో కొందరు చెరువులో పొలాలు చేసుకొంటు చెరువును నింపకుండా అడ్డుకుంటున్నారని శెట్టివారి పల్లె,యల్లంపల్లె, చిన్నయ్యగారి పల్లె,నాను బాలపల్లె రైతులు గురువారం మైదుకూరు తహసీల్దార్ రాజసింహనరేంద్రను కలిసి వేడుకొన్నారు. 2023-24 సంవత్సరంలో నీటి కరువుతో తీవ్ర ఇబ్బం దులు ఏదుర్కొన్నామని తెలిపారు. ఎమ్మెల్యే పుట్టా చొరవతో ఈసంత్సరం చెరువును నింపుకున్నామను కుంటే కొందరు స్వార్థంతో సుమారు పది గ్రామాల ప్రజలను ఎండగట్టే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు .దీనిపై స్పందించిన తహసీల్దార్ వెంటనే విచారించి చర్యలు తీసుకొంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలుగ్రామాల రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

ఏచూరికి ఘన నివాళి

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 12: సీపీఎం ఆలిండియా కార్యదర్శి సీతారాం ఏచూరికి సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. గురువారం సాయంత్రం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ, సీపీఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలు పాటించాలి

ప్రొద్దుటూరు టౌన్, సెప్టెంబరు 12: ప్రజలు నైతిక విలువలు పాటించాలని జమా అతే ఇస్లామి హింద్ మహిళా విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి హమైరాఖాను పేర్కొన్నారు. జమా అతే ఇస్లామి హింద్ చేపట్టిన నైతికతే నిజమైన స్వేచ్ఛ జాగృతి ఉద్యమంలో భాగంగా గురువారం ఖాదర్‌హుస్సేన్ మసీదు వీధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవులు నైతిక విలువలు పాటించినప్పుడే ప్రశాంత జీవనం గడుపుతారన్నారు. ఈ కార్యక్రమంలో జమా అతే ఇస్లామి హింద్ జిల్లా అధ్యక్షురాలు రెహనా, పట్టణాధ్యక్షురాలు హసీనా, ఆయేషా, మహబూబ్‌చాంద్, గులాబ్‌జాన్ పాల్గొన్నారు.